

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 18 సెప్టెంబర్ 2025 | పేజీలు 8


# దేశానికి ఆదర్శంగా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు

- రేవంత్ సర్కార్‌లో పారదర్శక ప్రజా పాలన
- కలెక్టరేట్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి జూపల్లి కృష్ణా రావు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు పారదర్శక ప్రజాపాలన అందిస్తుందని ఆయన అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస రెడ్డి,జె.అనిరుధ్ రెడ్డి,జి.మధు సూదన్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనితా మధు సూదన్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోంది. తెలంగాణ నిజాం పాలన నుండి ప్రజాస్వామ్య వ్యవస్థకు పరివర్తన చెందిన రోజు సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం' గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రిగా ఏ.రేవంత్ రెడ్డి డిసెంబర్ 7వ తేదీన అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుంచే తెలంగాణలో అసలైన స్వేచ్ఛా స్వాతంత్ర్య వాతావరణం వెల్లివిరిసింది. ప్రజలు పోరాడి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో ప్రజాస్వామిక శకం ఆరంభమైంది. కొత్త ప్రభుత్వంలో ప్రజాపాలన, పారదర్శక పాలన, సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజికన్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కంకణం కట్టుకుంది. ఈ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలుచేయడం ప్రారంభించింది. జిల్లాలో ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున 2,52,191 కార్డులకు 5,612 టన్నులు బియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో 21,318 కొత్త రేషన్ కార్డులు మంజూరు చెయ్యడంతో పాటు 53,925 కార్డులలో 91,040 కుటుంబ సభ్యులను చేర్చడం జరిగింది. జిల్లాలో 189 వరి కొనుగోలు కేంద్రాల ద్వారా 32,099 మంది రైతుల నుంచి 1,61,746 మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయడం జరిగింది. దీనికి గాను 375 కోట్ల 25 లక్షల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగింది. సన్న రకం వడ్లకు అదనంగా రూ.500 బోనస్ కూడా చెల్లించడం జరుగుతుంది. ప్రతీ లోక్‌సభ నియోజకవర్గంలో ఒక స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయనున్నాం. స్పోర్ట్స్ స్కూళ్లలో విద్యా బోధన చేస్తూనే, క్రీడలకు ప్రాధాన్యమిచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. పర్యాటక శాఖ ఎకో టూరిజంలో భాగంగా పిల్లల మట్టి చెట్టు పరిసర ప్రాంతంలో ఉన్న జూపార్కును అభివృద్ధి చేయడం జరుగుతుంది. పిల్లలమట్టి ప్రాంతంను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయడానికి సుమారు 5 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. ప్రజాపాలన దినోత్సవం వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి.



# అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రజా పాలన దినోత్సవ లక్ష్యం.

## - పట్నం మహేందర్ రెడ్డి చీఫ్ విప్. శాసనమండలి.

**వనపర్తి, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల లబ్ధిని చేకూరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం వనపర్తి జిల్లాలోని ఐ.డి.ఓ.సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కి పోలీస్ శాఖ ద్వారా ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాల పై ప్రగతి నివేదికను చదివి వినిపించారు. వేదికపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుల, వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డీఎస్పీ వెంకటేశ్వర రావు ఉపస్థితులయ్యారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఇట్టి వేడుకలకు హాజరైన గౌరవ పార్లమెంట్ సభ్యులకు, గౌరవ శాసన మండలి సభ్యులకు, గౌరవ శాసన సభ్యులకు, గౌరవ కలెక్టర్ గారికి, అదనపు కలెక్టర్లకు, జిల్లా న్యాయమూర్తులకు, జిల్లా ఎస్పీ, ఇతర ప్రజాప్రతినిధులకు, వివిద శాఖల జిల్లా అధికారులకు, విద్యార్థులకు, ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, పుర ప్రముఖులకు నా హృదయ పూర్వక ప్రజాపాలన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. చరిత్రలో 1948 సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత ఉంది. 78 సంవత్సరాల క్రితం ఇదే రోజున మన తెలంగాణ ప్రాంతం భారతదేశంలో అంతర్భాగమయిందన్నారు. రాచరిక పరిపాలన నుండి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిందని, అందుకే ఈ రోజున తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామన్నారు.కొత్త రేషన్ కార్డుల మంజూరు : జిల్లాలో ఇప్పటివరకు 17,490 కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయటం జరిగింది, దీని ద్వారా 45,576 మంది లబ్దిపొందారు. అలాగే ప్రస్తుత కార్డులలో కొత్తగా 29,858 మందిని చేర్చటం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఎండి రహీం, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలి
## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఉండాలని ఆమె వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులతో జిల్లా ఆసుపత్రి/మెడికల్ కళాశాల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి/కళాశాలలో త్రాగునీటికీ ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. సిటీ స్కాన్ పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ హాస్టల్, మెడికల్ కాలేజీ హాస్టల్ అద్దె, తదితర వాటి పనులపై దృష్టి సారించాలన్నారు. టీ హబ్ ప్రారంభించాలని ఆదేశించారు. ఆస్పత్రి లోని అన్ని విభాగాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ డాక్టర్ మల్లికార్జున్,వివిధ విభాగాల వైద్య నిపుణులు, తదితరులు పాల్గొన్నారు.

### కన్ను, చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు ఎస్ఎన్ఎస్పిఎ కంప్యాయన్ వారి క్యాంపను ఓపెన్ చేసిన తాసిల్దార్ సింధుజ



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎస్ఎన్ఎస్పిఎ కంప్యాయన్ వారి ఆధ్వర్యంలో 100 మందికి మహిళలకు ఉచితంగా కంటికి చెవి ముక్కు గొంతుకు సంబంధించిన వ్యాధి గ్రాస్థులకు పరీక్షించి మాత్రలు, ఐ డ్రాప్స్ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంపీడీఓ, తహసీల్దార్ సింధూజ, డాక్టర్ అనుప, డాక్టర్ డిఫిన్, డాక్టర్ విజయలక్ష్మి, కథలప్ప, నేను ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## తొమ్మిది ఏండ్లలో మండల అభివృద్ధి శూన్యం



**కృష్ణ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం ఏర్పటైయ్యక ప్రజలు టీఆర్ఎస్ పార్టీ ని అధికార గద్యపై కూర్చోబెట్టి 9 సంవత్సరాలు అధికారంలోకి ఉన్నపుడు మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ ,మాగనూర్ ఉమ్మడి మండలాలో నేలకోన్న సమస్యలు కనిపించలేదా అని కాంగ్రెస్ పార్టీ మక్తల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రశ్నించారు. బుధవారం మండల కేంద్రంలోని క్షీరలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మండల కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడారు. విపక్ష పార్టీ నాయకులు మండలాల్లో సమస్యలపై మంగళవారం ప్రధాన రహదారి పై నిర్వహించిన రాస్తారోకో హాస్యస్పదం అని అన్నారు. సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షులు సర్ఫరాజ్, కృష్ణ మూర్తి,రాజప్ప గౌడ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలల్లో గుంతలమాయంగా మారినా రహదారులు, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక పల్లేలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చేగుంట విజయప్ప గౌడ, హిందూపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మి నారాయణ, పోలీస్ పాటిల్ శివప్ప, మాజీ ఎంపీటీసీ వాకిటి నారాయణ్, కున్సి మాజీ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, గుర్జాల్ రవి పాటిల్, కీరప్ప పాటిల్, షేకప్ప గౌడ, కున్సి అన్వర్, సీనియర్ నాయకులు పల్లె సురేష్, గుర్జాల్ కీరప్ప పాటిల్, సంతోష్ పాటిల్, ఐనాపూర్ ప్రభాకర్ రెడ్డి, మురహర్దొడ్డి రాకేష్, ప్రతాప్, సోమ సంతోష్, చేగుంట శంకర్ గౌడ, సిద్ధలింగ రెడ్డి గౌడ, కృష్ణ కాంగ్రెస్ నాయకులు సిద్రం, సోలాపూర్ నగేష్, చౌల్ తిమ్మప్ప, జవహర్ లాల్, మహదేవ్, ఆంజనేయులు, ఆలంపల్లి మారెప్ప, షకీరప్ప, గౌరప్ప, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చెట్టి మహదేవ్, అంబ్రెష్ గౌడ, రాచప్ప, జి శరణ్ , చందు, ప్రభు, బాబు కృష్ణ, బి తారేష్ ,తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఓయు విద్యార్థి సేన ,భారీ ర్యాలీ విజయవంతం చేయండి

### -ఓయు విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు టి.కె శివప్రసాద్

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థి సేన ఆధ్వర్యంలో గురువారం నారాయణ పేట జిల్లా కేంద్రంలో విద్యార్థి యువత సన్మార్గంలో నడవాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థి సేన రాష్ట్రవ్యాప్తంగా తీసుకున్న కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రం లో దాదాపు 1500 మంది విద్యార్థులతో విద్యార్థి మహా ర్యాలీ నిర్వహిస్తున్నమని విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు శివ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తోపాటు ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి వచ్చి ర్యాలీనీ ప్రారంభిస్తారన్నారు ఇట్టి ర్యాలిని యువత విద్యార్దులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ఫోటో ఎక్స్ పో పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎస్ ఐ రజిత



**రేవల్లి మేజర్ న్యూస్ :** ఈ నెల 19న హైదరాబాద్ లో కెమెరా టెక్నాలజీ సంబంధించిన ఫోటో ఎక్స్ పో కార్యక్రమం జరగనుందని. బుధవారం మండలంలోని ఫోటో, వీడియో, గ్రాఫర్స్ అసోసియేషన్ టీం అధ్వర్యంలో, రేవల్లి మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ వద్దా ఎస్ఐ రజిత చేతుల మీదుగా కార్యక్రమానికి చెందిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా గణేష్ మాట్లాడుతూ మండలంలోని ఫోటో వీడియో గ్రాఫర్ లు ఆధునిక టెక్నాలజీ, నూతన ఫోటో, వీడియో కెమరాలు, ఎఐ టెక్నాలజీ విషయాల గురించి తెలుసుకోవాలని సూచించారు. అందుకు హైదరాబాద్‌లో ఈ నెలలో 19,20,21 తేదీలలో వరుసగా ఈ కార్యక్రమం జరగనుంది. మండలంలోని ఫోటో,వీడియో గ్రాఫార్లు ఈ కార్యక్రమంలా పాల్గొని విజయంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చందటాశేఖర్, జానీ, కయూంపాష, నాగరాజు,భాస్కర్, సుధాకర్ ,అంజి, హరి, రంజిత్,రవి, శ్రీకాంత్, రాజు తదితర ఫోటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

### ఊట్కూర్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బుధవారం ఉట్కూర్ మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరిగింది. తహసిల్దార్ చింత రవి, ఎంపీడీవో ధనుంజయ్ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు జరిగాయి. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఇతర అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. అలాగే కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, నేతలు కోరం మహేష్, గోపాల్ రెడ్డి, బసిరెడ్డి, దత్తు, జగదీష్ గౌడ్, రఘు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన నేతలు తెలంగాణ విమోచనలో వీరమరణం పొందిన ఉద్యమకారులను స్మరించుకొని, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్** ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర పాడి పశుసంవర్ధక, డెయిరీ, క్రీడా యువజన ,మత్స శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా అందరికీ 1947 ఆగస్టు 15 న స్వాతంత్రం వచ్చిందని, ఆ రోజునే జాతీయ జెండా ఎగిరిందని... హైదరాబాద్ స్టేట్ లో మాత్రం 1948 సెప్టెంబర్ 17 న స్వాతంత్రం వచ్చి అదే రోజు జాతీయ జెండా ఎగిరిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి సెప్టెంబర్ 17 న అత్యంత ప్రాముఖ్యత ఉందని గుర్తు చేశారు. గత రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడంతో పాటు, పంటకు మద్దతు ధరతో పాటు సబ్సిడీ ఇచ్చామని తెలిపారు. గత దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులను మంజూరు చేశామని అన్నారు. మక్తల్ ప్రాంతంలో గత ప్రభుత్వ హయాంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని, తమ హయాంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గానికి కేటాయించుకున్నామని తెలిపారు. దీంతోపాటు మక్తల్ లో 150 పడకల ఆసుపత్రి, అత్యధిక సదుపాయాలతో మినీ స్టేడియం, కోర్టు సముదాయం త్వరలో ప్రారంభం కానున్నాయని.. డయాలసిస్ సెంటర్, డిగ్రీ కాలేజీలను సైతం ప్రారంభించుకున్నామని తెలిపారు. పెండింగ్ లో ఉన్న అనుగొండ ఆర్ఆర్ సెంటర్ కు నిధులు మంజూరు చేసుకున్నామని, భూత్పూర్, నేరడగం లకు సైతం త్వరలోనే ఆర్ఆర్ సెంటర్ మంజూరు చేయిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజకీయ ప్రముఖులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన బిజెపి నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** భారత ప్రధానినరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా భారతీయ జనతా పార్టీ మదనాపురం మండల శాఖ ఆధ్వర్యంలో53మంది యువకులు రక్తదానం చేసి వారి మానవత్వాన్ని చాటుకున్నారు. రక్త దాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాలమూరు పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి , దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి , వనపర్తి జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మదనాపురం మండలం నాయకులు, కార్యకర్తలు యువకులు అభిమానులు పాల్గొనడం జరిగింది.

## సెప్టెంబర్ 17వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట నిజమైన వారసులు కమ్యూనిస్టులే



**మదనాపురం మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 10 నుండి 17 వరకు తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మదనపురం మండలం కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండ్ల రాజు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వీర తెలంగాణ రైతన్న సాయుధ పోరాట వారోత్సవాలని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకట రాములు. సిపిఎం పార్టీ మండల నాయకులు. చీర్ల ప్రసాదు. విష్ణు. మణి వర్ధన్. చిరంజీవి. చెన్నయ్య. మాసన్న. మొగిలి. మరియు అమాలి కార్మికులు. నాగరాజు.తిరుపతి. సవరన్న. పాల్గొన్నారు.

## ఇసుక డంపులను సీజ్ చేసిన అధికారులు



**చిన్న చింతకుంట , మేజర్ న్యూస్.** మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఇందిరమ్మ ఇండ్ల పేరిట అనుమతులు తీసుకొని ఇతర ప్రాంతాలకు అక్రమంగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు ఇసుక అక్రమార్కులు. బుధవారం మండలంలోని మద్దూర్ శివారులో గల సర్వేనెంబర్ 250 వ్యవసాయ భూమిలో గుర్తుతెలియని వ్యక్తులు అక్రమంగా ఇసుకను డంపు చేశారని సమాచారం మేరకు వెళ్లి చూడగా అక్రమంగా ఇసుకను డంపు చేసిన ప్రాంతానికి తహసిల్దారు ఎల్లన్న, ఎస్సై రామ్లాల్ నాయక్ లు వెళ్లి అట్టి ఇసుక డంపును సీజ్ చేసి మద్దూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారునికి చాలన్ ద్వారా విక్రయించామని అధికారులు తెలిపారు. ఎవరైనా ఇందిరమ్మ ఇండ్ల పేరిట అనుమతులు తీసుకొని అక్రమంగా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. వీరి వెంట ఆర్ ఐ లు తిరుపతయ్య ,అమీర్ లు ఉన్నారు.

## అయ్యపురెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకం అందజేత



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న 10వ తరగతి విద్యార్థిని సూర భవ్య గైడ్ టీచర్ సాయి చందర్ రెడ్డి శిక్షణ లో క్వాంటం ఏజ్ బిగిన్ అనే అంశంపై సెమినార్లో పాల్గొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం ఉంది రాష్ట స్థాయి సెమినార్ కు వనపర్తి జిల్లా నుండి ఎంపిక అయ్యి రేపు అనగా గురువారం రోజు 18 సెప్టెంబర్ 2025 నాడు వనపర్తి జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్నందున అభినందనలు తెలియపరచటంతో పాటు 2000 లు నగదు ప్రోత్సాహకం ప్రధానోపాధ్యాయులు శాంతన్న చేతుల మీదుగా అందించారు. రాష్ట స్థాయిలో కూడా ప్రతిభ కనబరచి మన గ్రామం గర్వపడేలా చేయాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించిన బీజేపీ నాయకులు



**రేవల్లి మెజార్ న్యూస్ :** రేవల్లి మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా బుధవారం జాతీయ జెండా నెరవేయడం జరిగింది. ఈ విమోచన దినోత్సవాన్ని నాగపూర్ గ్రామ బూత్అధ్యక్షుడు శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఒగ్గు.పరశురాం, కిసాన్ మోస మండలాధ్యక్షుడు ఎక్కే జమ్ములు, దొడ్డి ఈశ్వర్, బోయ శేఖర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## చారకొండలో ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు నారోజు నరసింహ చారి విశ్వకర్మ భగవాన్ జెండాను ఎగరవేశారు. అనంతరం విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ శంషుద్దీన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రామ్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ జగన్మోహన్, విశ్వబ్రాహ్మణ సంఘం మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య చారి, మండల కోశాధికారి నారోజు రవి చారి, నారోజు పార్థసారథ చారి, వడ్ల వీరబోజ చారి, బ్రహ్మం చారి, నారోజు వినోద్ చారి, యాదగిరి చారి, రాఘవాచారి, పుల్లా చారి, భీష్మ చారి, నాయకులు కేశ మౌని శంకర్ గౌడ్, గజ్జ కొండలయ్య గౌడ్, గుండె కొండలయ్య గౌడ్, సిరిసనగండ్ల మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, గోరేటి శివ, చింతపల్లి సత్యం గౌడ్, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ఇతరుల ప్రాణాలను కాపడొచ్చు... పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ...



**బాలానగర్, మేజర్ న్యూస్ :** రక్తదానంతో ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చని రక్తదానం చెయ్యండి ప్రాణదాతలుగా నిలువాలని మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ తెలిపారు. భారతప్రదాని నరేంద్రమోది 75 వ పుట్టిన రోజు సందర్భంగా బాలానగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో బీజేపీ నేతలు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం చాలా సంతోషకరమని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షురాలు పద్మజా రెడ్డి, బాలా త్రిపుర సుందరి, రాపోతుల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్ , మాజీ మండల అధ్యక్షులు కోట జనార్ధన్, పూలమోని నర్సింలు శ్రీనివాస్ యాదవ్, సామ్యా నాయక్ , కుమార్ నాయక్ పాల్గొన్నారు.

## పుస్తక ప్రదర్శనను వినియోగించుకోవాలి



**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాభవన్ లో బ్యూటిఫుల్ బుక్స్ చెన్నై వారు ఏర్పాటు చేసిన క్రైస్తవ పుస్తక ప్రదర్శనను సంఘ విశ్వాసకులు వినియోగించుకోవాలని ఆ సంస్థ నిర్వాహకులు విజయ్ కుమార్, పాల్, ఎపఫ్రోదిత్, ఇశ్రాయిల్, ఆనంద్, సురేందర్ కోరారు. కల్వరి ఎం.బి చర్చ్ సీనియర్ పాస్టర్ రెవరెండ్ వరప్రసాద్ మంగళ వారం ప్రారంభించారని తెలిపారు. ఈ ప్రదర్శన సెప్టెంబర్ 21 వరకు మాత్రమే ఉంటుందని ప్రతీరోజు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## నేడు ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్ష శిభిరం



**పాలమూరు మేజర్ న్యూస్:** అక్షర ఇనిస్టిట్యూట్ అఫ్ మెడికల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నేడు స్థానిక శెట్టి కాంప్లెక్స్ దగ్గర ఉచితంగా వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నట్టు పారామెడికల్ కళాశాల కరెస్పాండెంట్ సునయ్య పర్వీన్ బుధవారం ఒక ప్రకటన లో తెలియజేశారు,తమ కళాశాలలో అభ్యసిస్తున్న పారామెడికల్ విద్యార్థులు ప్రాక్టికల్స్ అనుభవం తో విషయ పరిజ్ఞాన అధ్యాపకుల పర్యవేక్షణలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తారని పట్టణ ప్రజలందరూ ఉచిత వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** రజాకార్లను తరిమికొట్టి తెలంగాణ హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సెప్టెంబర్ 17న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా మండలంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎల్లన్న, ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు గ్రామ సచివాలయాల ముంగిట పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగరవేశారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ



**పాలమూరు మేజర్ న్యూస్:** వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, అమరుల త్యాగాలు గుర్తుచేస్తూ సెప్టెంబర్ 17 వరకు జరిగే వారోత్సవాల్లో భాగంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సిఐటియు జిల్లా కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు, సిఐటియు ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి,జిల్లా ఉపాధ్యక్షుడు కిల్ల గోపాల్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు దీప్లా నాయక్,వేణుగోపాల్, చంద్రకాంత్, రాజ్ కుమార్,లక్ష్మయ, హనుమంతు, భగవంతు, రాములు, ఖమర్ అలీ, నారాయణ గౌడ్, ఖాదరయ్య,గోనెల ఆంజనేయులు,పడాల వెంకటయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం





**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం నగరం లోని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో "జోగులాంబ జోన్ ఏడవ జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహన్ ఎస్పీ డీ. జానకి, సిబ్బంది తో కలిసి బుధవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతా పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బంది మరింత కృషి చేయాలనిసూచించారు.అదనపు ఎస్పీఎన్ బీ రత్నం, సురేష్ కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, శ్రీనివాసులు, ఏ ఓ రుక్మిణి భాయి, వన్ టౌన్,టూ టౌన్ సీఐ లు పాల్గొన్నారు. డిసిసిబి కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయం ఆవరణలో ఆ సంస్థ చైర్మన్ మామిళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి జాతీయ జెండా ను ఆవిష్కరించారు.ముఖ్య కార్యనిర్వహణ అధికారి డి. పురుషోత్తం రావు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. 22 బ్రాంచ్‌ల మేనేజర్ లు, సిబ్బంది జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలు జరిపినట్టు చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

## ప్రపంచంలోనే గొప్ప నాయకుడు పీఎం నరేంద్ర మోదీ



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** ప్రస్తుతం ప్రపంచంలోనే గొప్ప నాయకుడిగా భారత ప్రధాని నరేంద్ర మోదీ పేరు ప్రతిధ్వనిస్తుందని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ,జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరు కాగా,ఆమెను మండల బిజెపి పార్టీ శ్రేణులు గజమాలతో ఘనంగా స్వాగతించారు.ఆమె రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ... పీఎం నరేంద్ర మోదీకి 75వ,జన్మదిన శుభాకాంక్షలు అని,ప్రస్తుతం ప్రపంచంలోభారతదేశానికి గొప్ప పేరు ప్రతిష్టలు తీసుకువచ్చింది నరేంద్ర మోదీ అని, మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ దేశాలతో అన్ని రంగాలలో పోటీ పడుతుందని,భారత యువతరం నరేంద్ర మోదీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని, అలాగే ఈరోజు విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ కుటుంబాల అందరికీ విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు అని,నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో విశ్వకర్మ కుటుంబాల అభివృద్ధికి ఎన్నో పథకాలను తీసుకురావడం జరిగిందని,విశ్వకర్మ సోదరులు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.ఈ సందర్భంగా 110మంది యువకులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి,అర్జున్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,మండల బిజెపి అధ్యక్షులు లక్ష్మీనారాయణ,ప్రధాన కార్యదర్శి గణేష్ చారి,సంతోష్ గౌడ్,మల్లేష్,రాజు,శ్రీను,నరేష్ యాదయ్య మండల పరిధిలోని బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిచ్చగాడిని హత్య చేసిన నేరస్తులకు శిక్ష



**పాలమూరు మేజర్ న్యూస్:** బిక్షాటన చేసే మరికల్ గ్రామానికి చెందిన సీమ వెంకటయ్యను దేవరకద్ర బస్ స్టాండ్ సమీపంలోని రైల్వే బ్రిడ్జి క్రింద రాళ్లతో కొట్టి హత్య చేసిన నిందితుడు వెంకటేష్ కు జీవిత ఖైదు శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ అదనపు సెషన్స్ కోర్టు తీర్పు ఇచ్చిందని ఎస్పీడీ జానకి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. "సామాజికంగా బలహీన వర్గాలకు చెందిన వ్యక్తిపై దారుణమైన నేరం జరగడం దురదృష్టకరమని, నిందితులేవరైనా చట్టం ముందు తప్పించుకోలేరని తెలిపారు.కేసులో కృషి చేసిన విచారణాధికారులు, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది అభినందనలు" తెలిపారు.

## తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులుగా ఏనుగు నరసింహారెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా అదనపు కలెక్టర్ గా పనిచేస్తున్న ప్రముఖ కవి, రచయిత, సాహిత్య విమర్శకులు డా. ఏనుగు నరసింహారెడ్డి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులుగా నియామకం కావడం పట్ల పాలమూరు సాహితి అధ్యక్షులు డా. భీంపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఏనుగు నరసింహారెడ్డి తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి కార్యదర్శిగా పనిచేసి అందరి మన్ననలు పొందారన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి



**చిన్న చింతకుంట,మేజర్ న్యూస్ :** మండలం లో రెండు రోజులుగా ఎస్ జి ఎఫ్ క్రీడల పోటీలను లాల్ కోట జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో విజయవంతంగా నిర్వహించారు. రెండు రోజులుగా మండలంలోని వివిధ పాఠశాలల చెందిన అండర్ -17 ,అండర్- 14 కబడ్డీ, వాలీబాల్ , ఖో ఖో పోటీలలోక్రీడాకారులు ఎంతో చక్కని ప్రదర్శన ఇచ్చారు ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎస్ జి ఎఫ్ కన్వీనర్, మండల విద్యాధికారి మురళీకృష్ణ మరియు ఎస్జీఎఫ్ నిర్వహణ కమిటీ ట్రోఫీలను బహుమతి ప్రధానం చేశారు. బాలికల విభాగంలో అండర్ 17 కబడ్డీ లో జెడ్పిహెచ్ఎస్ (లాల్ కోట), ప్రథమ బహుమతి,అండర్ -14 వాలీబాల్ పోటీలలో (లాల్ కోట) ద్వితీయ బహుమతులు సాధించారు. బాలుర విభాగంలో వాలీబాల్ పోటీలో జడ్పీ ఉన్నత పాఠశాల (వడ్డెమాన్) బాలికల విభాగంలో వాలీబాల్ పోటీలో కేజీబీవీ (సీసీ కుంట) ప్రథమ బహుమతి సాధించారు. బాలుర విభాగంలో కబడ్డీ పోటీలో జడ్పి ఉన్నత పాఠశాల (బండ ర్ పల్లి) ప్రథమ బహుమతి బాలికల విభాగంలో కేజీబీవీ (సీసీ కుంట) విద్యార్థులు విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గంగయ్య, సి ఆర్పీవిజయ సింహ ,వివిధ పాఠశాలలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఏపీఎం శ్రీహరి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నిరక్షరాస్యులకు చదువు ఎలా చెప్పాలి అనే అంశంపైన అక్షర వికాసం పుస్తకం వివరిస్తుందని,పదిమంది చదువుకోని వారికి చదువు చెప్పేందుకు ఒక వాలంటరీ ఉంటారని,ఆ వాలంటరీలకు చదువు ఎలా చెప్పాలని,గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు,శిక్షణ తీసుకున్న టీచర్లు,సీసీలు,ఏపీఎంలు వాలంటరీలకు శిక్షణ ఇస్తారని ఆయన తెలిపారు.బుధవారం మండల పరిధిలోని రుద్రారం,కాకర్లపహాడ్ పాఠశాలల్లో నిరక్షరాస్యులకు బోధించుటకు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీసీలు రమాదేవి, కాంచన, రామాంజనేయులు, బాలరాజు, స్వర్ణలత,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ నగర్ అంగన్వాడి సెంటర్ లో గర్భిణీ స్త్రీలకు వన్ ఫుల్ మెయిల్ ఒకపూట సంపూర్ణ భోజనము నిర్వహించిన అంగన్వాడి టీచర్ జ్యోతి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పోషణ మాసంలో భాగంగా బుధవారం రోజు గాంధీనగర్ పి పి యూనిట్ లో గర్భిణీలకు వన్ ఫుల్ మెయిల్ ఒకపూట సంపూర్ణ భోజనము అన్నము ఆకుకూరతో పప్పు పాలు గుడ్లు పెట్టడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా మెడికల్ ఆఫీసర్స్ మెడికల్ సూపర్వైజర్స్ ఏఎన్ఎం ఆశ అంగన్వాడీ టీచర్లు పాల్గొనడం జరిగింది గాంధీ నగర్ అంగన్వాడి టీచర్ జ్యోతి, శారద,విజయభారతి,లక్ష్మి మెడికల్ ఆఫీసర్స్ సూపర్వైజర్లు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పెద్దకొత్తపల్లిలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు.



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నాగశేషి జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రజాప్రతినిధులు, ప్రజలతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూ ప్రజలకు సుస్థిరమైన పాలన అందించడమే ప్రజాపాలన లక్ష్యం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాయంలోని పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులను కేటాయించి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని

## నిజమైన లబ్ధిదారులను విస్మరించిన ప్రభుత్వ అధికారులు.



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్** మండలంలోని కొత్త యాపట్ల గ్రామంలో ప్రజలకు మేలు చేయాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం, దాని అమలు తీరుతెన్నులు చూస్తే అసలు లక్ష్యం విస్మరించబడుతున్నట్లు స్పష్టమవుతోంది. కొత్త యాపట్ల గ్రామంలో చోటుచేసుకున్న పరిణామాలు ఇందుకు నిదర్శనం. ఇల్లు లేని పేదలే అసలైన లబ్ధిదారులు కావాలి. కానీ, వాస్తవానికి మాత్రం పథకం కేవలం అధికార పార్టీ కార్యకర్తలకు, ప్రభావశీలుల వర్గాలకు మాత్రమే పరిమితమైపోయింది. అధికారుల అలసత్వం, కమిటీల నిర్లక్ష్యం వల్ల పేదల కలలు గాలిలో కలిసిపోతున్నాయి.లబ్ధిదారుల ఇళ్ల వద్ద ఫోటోలు తీసిన అధికారులు, చివరికి జాబితాలో వారి పేర్లు లేకపోవడం,ఇది కేవలం నిర్లక్ష్యమే కాదు, పేదల పట్ల అన్యాయం. బాధలో మునిగిపోయిన నిరుపేద కుటుంబాలు, మా దగ్గర ఫోటోలు దిగారు కానీ ఇల్లు మంజూరు కాలేదు అని ఆవేదన వ్యక్తం చేయడం హృదయవిదారకం. అధికారులు కళ్ళు తెరవాల్సిన సమయం ఆసన్నమైందని నిజమైన పేదలకు ఇళ్లు మంజూరు చేసి న్యాయం చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## పెద్దకొత్తపల్లి లో ప్రజల మన్ననలు పొందిన ఆర్టీసీ ఉద్యోగి నిరంజన్



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆర్టీసీ కంట్రోలర్‌గా విధులు నిర్వహిస్తున్న నిరంజన్ తన సమయస్ఫూర్తితో ప్రజల మన్ననలు పొందుతున్నారు. రోడ్డు నిర్మాణ పనుల కారణంగా తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్న సందర్భాల్లో ఆయన ముందుకొచ్చి ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేస్తున్న తీరు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటోంది. ప్రతి ఉద్యోగి నిరంజన్‌ను ఆదర్శంగా తీసుకొని, ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సహకరించాలన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

## ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరి మధు ప్రవీణ్ గౌడ్ జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్ మండల మాజీ అధ్యక్షుడు అరవింద్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ జనరల్ సెక్రటరీ శివ కోశాధికారి అనురాగ్ సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి కేశవులు బలిజ లింగం ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పల్లె మహేష్, ఎస్టీ మోర్చా జిల్లా కార్యదర్శి తిరుపతి నాయక్ తదితరులు ఉన్నారు మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద గిరిజన మోర్చా నాయకులు తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో గిరిజన మహిళలతో నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు నిర్వహించారు గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భీమా చేయించుకోని ధీమాగా ఉండాలి



**లింగాల, మేజర్ న్యూస్ :** ప్రతీ ఒక్కరు బీమా చేయించుకొని ధీమాగా ఉండాలని లింగాల ఎస్బిఐ బ్రాంచ్ మేనజర్ మృదల్ మోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన లింగాలలో ఆన్లైన్ మోసాల నివారణతో పాటు, బ్యాంకు సేవలు- భీమా ల వల్ల కలిగే ప్రయోజనాలపై కళాజాత ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జీవిత,ప్రమాద బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని 18 నుంచి 50సంవత్సరాల లోపు వయసున్న వారు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం, 18నుంచి 70 సంవత్సరాల వయస్సు ఉన్నవారు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనధ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రమాదవశత్తు, సాధారణ మరణం సంభవించినప్పుడు కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా జీవిత బీమా లభిస్తుందని తెలిపారు. అదే విధంగా అటల్ పెంక్షన్ యోజన,సుకన్య సమృద్ధి యోజన, బ్యాంకు ఖాతాల నిర్వహణ, ఈకేవైసీ, నామినీ, ఆన్లైన్ మోసాలపై క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో కళాజాత బృంద సభ్యులు, బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరము కృషి చేద్దాం



**కొల్లాపూర్/కోడేరు, మేజర్ న్యూస్:** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరము కృషి చేద్దామనీ కొల్లాపూర్ జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనజ అన్నారు. బుధవారం కొల్లాపూర్ బాలికల ఉన్నత పాఠశాలలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు లేని భారతదేశం కోసం విద్యార్థులు ఉపాధ్యాయ బృందం ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధించడం నా సామాజిక బాధ్యతగా గుర్తించి పని చేస్తాను 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహం చేయకూడదు అది చట్ట ప్రకారం నేరం దీనికి గాను రెండు సంవత్సరాల జైలు శిక్ష. లక్ష రూపాయలు జరిమాలతో పాటు దీనిలో భాగమైన అమ్మాయి అబ్బాయి వారి తల్లిదండ్రులు బంధువులు పెళ్లి నిర్వాహకులు మద్దతుదారులు అందరూ శిక్షింపబడతారు. బాల్య వివాహాల వల్ల వారి జీవన విధానంలో వారి భవిష్యత్తు జీవితంలో ఎన్ని రకాలు నష్టాలు జరుగుతాయో వాటి గురించి తెలియజేస్తా న ని ప్రతిజ్ఞ చేశారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే వెంటనే హెల్ప్ లైన్1098, పోలీస్ శాఖ100, పంచాయతీ కార్యదర్శి కి. తహసిల్దార్ కు. సిడిపిఓ కు. బి బి ఏ హెల్ప్ లైన్ నెంబర్18001027222 వారికి. అంగన్వాడీ వర్కర్లకు. పాఠశాల టీచర్లకు. ప్రజా ప్రతినిధులకు తక్షణమే సమాచారం అందిస్తారని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు కోనేరు సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఏరియా కోఆర్డినేటర్లు శ్రీనివాస్ యాదవ్. జాకీర్ హుస్సేన్. మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం లక్ష్మమ్మ, వరలక్ష్మి, ఉషారాణి, మాలతీలత, మంజుల, కృష్ణయ్య, పరమేష్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతుల కోసం 'కపాస్ కిసాన్' మొబైల్ యాప్ ప్రారంభం

**ఉప్పునుంతల, మేజర్ న్యూస్:** భారతీయ పత్తి సంస్థ 2025-26 పత్తి సీజన్‌లో కనీస మద్దతు ధర క్రింద పత్తి కొనుగోళ్లలో రైతుల నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు 'కపాస్ కిసాన్' మొబైల్ యాప్ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అందుబాటులోకి తెచ్చింది.ఈ యాప్‌ను రైతులు గూగుల్ ప్లే స్టోర్‌లో ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ తెలిపారు. మొబైల్ నంబర్ ద్వారా స్వయంగా పంట నమోదు చేసుకునే సౌకర్యం కల్పించడంతో పాటు, ఇకపై రైతులు రిజిస్ట్రేషన్ కోసం పత్తి కొనుగోలు కేంద్రాలకు తిరగాల్సిన అవసరం ఉండదని ఆయన పేర్కొన్నారు.ఇంటి నుంచే రిజిస్ట్రేషన్ పూర్తి చేసి పత్తిని మద్దతు ధరకు విక్రయించే అవకాశం లభించడంతో పారదర్శకత పెరుగుతుందని, మధ్యవర్తుల జోక్యం తగ్గుతుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## రైతాంగ సాయుధ పోరాట ముగింపు



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా జెండా ఆవిష్కరణ సీనియర్ నాయకులు ఎస్ నరసింహ చేయటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కోడేరు మండల కార్యదర్శి పి రవి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో భూమి బుక్తి విముక్తికై సాగిన తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో తెలంగాణ ప్రాంతాన్ని పాలించిన నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణ ప్రాంతాన్ని ఎర్రజెండా మయం చేసిన కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి, చాకలి ఐలమ్మ, మల్లె స్వరాజ్యం ఆరుట్ల కమలాదేవి, దొడ్డి కొమరయ్య, షేక్ బందగి లాంటి ఎందరో నేతలు అమరులు కావటం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కాకం వెంకటయ్య, నాయకులు డి.శివయ్య, ఎం వెంకటయ్య, వీ.రవి, కాకం లక్ష్మయ్య డి .వంశి, పి వల్లి, జే మల్లేష్ రైతులు గ్రామపంచాయతీ కార్మికులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత తోనే ఆరోగ్యం. కమిషనర్ మహమ్మద్ షేక్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పరిశుభ్రతతోనే ఆరోగ్యం లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో స్వచ్ఛత హాయ్ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, విద్యార్థులచే స్వచ్ఛతోత్సవ్ పై ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం కరపత్రాలను విడుదల చేశారు, ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశం మేరకు ఈనెల 17 నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు స్వచ్ఛత హాయ్ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ప్రతి ఒక్కరూ సూచి శుభ్రత పాటించాలని సూచించారు, పరిశుభ్రంగా ఉంటేనే అనారోగ్యాలకు గురికారని, ప్రతి ఒక్క విద్యార్థి పరిశుభ్రంగా ఉండాలని పలు సూచనలు చేశారు, పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ, పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ పై ప్రతిజ్ఞ.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ భీమా నాయక్, ఆసుపత్రి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇండోర్ లో ఈ కార్యక్రమాన్ని జూమ్ మీటింగ్ ద్వారా ప్రారంభించారన్నారు, మహిళల ఆరోగ్యం, చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తే కుటుంబం ఆరోగ్యంగా బలంగా ఉంటుందని ఈ కార్యక్రమం ఉద్దేశమని డాక్టర్ శివరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు యశోద, శివ, విష్ణు, నర్సింగ్ సూపరిండెంట్ శిరోమణి, సునీత, బావండ్ల వెంకటేష్, ప్రోగ్రాం ఆఫీసర్స్, నర్సింగ్ ఆఫీసర్స్, పారామెడికల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష. - ఎస్సై మాధవరెడ్డి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష విధించడం జరిగిందని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. బుధవారం ఎస్ఐ తెలిపిన వివరాలు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన మహమ్మద్ ఖాదర్ పాషా, కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన బాలకృష్ణ గౌడ్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు పడగా కల్వకుర్తి న్యాయమూర్తి కావ్య ముందు హాజరు పరిచినట్లు తెలిపారు, మహమ్మద్ ఖాదర్ పాషా కు ఒకరోజు జైలు శిక్ష తో పాటు వంద రూపాయల జరిమానా, అదేవిధంగా బాలకృష్ణ గౌడు కు ఒక రోజు జైలు శిక్ష తో పాటు 6 వందల జరిమానా విధించినట్లు తెలిపారు, మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్సై మాధవరెడ్డి హెచ్చరించారు.

## పేట బిజెపి కార్యవర్గం నియామకం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా బిజెపి పూర్తి స్థాయి కార్యవర్గాన్ని రాష్ట్ర అధిష్టానం ఆదేశాల మేరకు జిల్లా బిజెపి అద్యక్షుడు కే.సత్య యాదవ్ నియమించారు.బుధవారం ఆయన బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు.జిల్లా ఉపాధ్యక్షులుగా కర్ని స్వామి మక్తల్,ఎస్.ఉమేష్ దన్వాడ, కెంచే శ్రీనివాసులు, కొండ్రు నర్సింహులు కొడంగల్,మెర్వ రాజు అమరిచింత,పి.చెన్నారెడ్డి కోయిల్ కొండ,ప్రధాన కార్యదర్శులు జి.బలరాం రెడ్డి,మక్తల్,లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ నారాయణపేట,డి.తిరుపతి రెడ్డి మరికల్,కార్యదర్శులు సుజాత నారాయణపేట,హన్మంతు మక్తల్, విజయ భాస్కర్ రెడ్డి మద్దూరు,గోపాల్ రావు దామారిగిద్ద,రవీంద్ర నాయక్ కొడంగల్, కనకరాజు మాగనుర్, కోశాధికారి సిద్ధి వెంకట్ రాములు నారాయణపేట, కార్యాలయ కార్యదర్శి సాయిబన్న నారాయణపేట, సోషియల్ మీడియా ఇంఛార్జి రమేష్ యాదవ్ కొడంగల్ మీడియా కన్వీనర్ కిరాన్ డగే నారాయణపేట, ఐ టి ఇంఛార్జి బి.అనూష నారాయణపేట నియమించినట్లు వివరించారు.

## పి ఏ సి ఎస్ నిధుల అభివృద్ధి కోసం డిసిసిబి ఛైర్మన్ ను కలిసిన ధన్వాడ మండల సింగిల్ విండో ఛైర్మన్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ డి సి సి బి ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ధన్వాడ మండలం సింగిల్ విండో ఛైర్మన్ వై. వెంకట్ రామ్ రెడ్డి . వైస్ ఛైర్మన్ గండి బాలరాజు కలిసి పిఏసిస్ కు నిధులు అభివృద్ధి కోసం

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత -ఎస్సై విజయ్ కుమార్



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సూరారం వాగు నుంచి మంగళవారము అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తుంటే కొత్తపల్లి శివారులో టాస్ఫోర్స్ మద్దూర్ పోలీసులు దాడులు నిర్వహించి ఇసుక టిప్పర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా డ్రైవర్ గోనెల నరేష్ తండ్రి మహిపాల్, దుప్పటి గట్టు గ్రామం, ఓనర్ తిరుపతి రెడ్డి తండ్రి రామ్ రెడ్డి, దుప్పటి గట్టు గ్రామం. , ఓనర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మద్దూరు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**కోడేరు, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణలకు శ్రీకారం చుట్టినది. అందులో భాగ%శీ%గా కోడేరు మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ మరియు గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ఎంపీడీవో శ్రవణ్ కుమార్ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.కె అబ్దుల్ కరీం (బాబు), దూ రెడ్డి సురేందర్ రెడ్డి,బోయిన్ పల్లి ప్రవీణ్ రావు,ఆది కురుమయ్య (మేస్త్రి),ఆది కొమ్ము దానయ్య,సొప్పరి వెంకటస్వామి, ఆది శరత్ బాబు,మిద్దె నాగేష్, మిద్దె రామకృష్ణ, గుట్ట కృష్ణ, వంశీధర్ రావు,బాలరాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థుల స్పోకెన్ ఇంగ్లీష్ ప్రతిభపై డీఈవో ప్రశంసలు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా స్పోకెన్ ఇంగ్లీష్ లో అనర్గళంగా మాట్లాడగలరని నిరూపిస్తూ, బాలురు ప్రాథమిక పాఠశాల (ఉప్పునుంతల) ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్ అందిస్తున్న శిక్షణకు జిల్లా విద్యాధికారి (డీఈవో) రమేష్ కుమార్ ప్రశంసలు కురిపించారు. ప్రాథమిక స్థాయిలోనే ఇంగ్లీష్ కమ్యూనికేషన్ నైపుణ్యం సాధించడానికి వెంకటేష్ ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో, విద్యార్థులు ఇంగ్లీష్ లో నైపుణ్యంగా మాట్లాడుతున్న వీడియోను డీఈవో గారికి చూపించారు. దీనిని వీక్షించిన రమేష్ కుమార్, "ప్రాథమిక స్థాయి పిల్లలు ఇంత అద్భుతంగా మాట్లాడటం గొప్ప విషయం" అంటూ అభినందించారు. అదేవిధంగా భారత్ విద్యా ఉద్యమం ద్వారా ఉచిత ఆన్లైన్, ప్రేరణ తరగతులు నిర్వహించడం, విద్యను ఆకర్షణీయంగా మార్చడానికి పప్పెట్రి / బొమ్మల పాత్ర బోధన విధానం వినియోగించడం, ఈ అంశంపై ఉదయ్‌పూర్ (రాజస్థాన్)లో సిసిఆర్టీ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి శిక్షణలో పాల్గొనడం వంటి విశిష్ట కార్యక్రమాలను ఆయన చేపట్టారు. విద్యా వ్యాప్తికి గాజుల వెంకటేష్ అందిస్తున్న కృషిని మెచ్చుకున్న డీఈవో రమేష్ కుమార్, త్వరలో స్వయంగా పాఠశాలను సందర్శిస్తానని హామీ ఇచ్చారు.

## నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో మహిళకు అరుదైన శస్త్ర చికిత్స

### - మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి ఉషారాణి...



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ నియోజకవర్గ తాడూరు మండలం చర్ల తిరుమలాపూర్ గ్రామానికి చెందిన యాదమ్మ( 36 )గర్భిణి స్పృహ తప్పి అపస్మారక స్థితిలో నాగర్ కర్నూల్ లోని పలు ప్రైవేట్ ఆసుపత్రులకు తిరిగి తిరిగి ఏ ఆసుపత్రిలో చేర్చుకోకపోవడంతో నాగర్ ర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి 11 గంటల సమయంలో చేరింది. పల్స్ మరియు బిపి పూర్తిగా పడిపోయిన స్థితిలో ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి క్యాజువాలిటీకి యాదమ్మను కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్చారు.అక్కడ స్త్రీ వైద్య నిపుణులు విధులలో గైనకాలజిస్టులు పరీక్షించి,అది హేటరోటోపిక్ ప్రెగ్నెన్సీ గర్భధారణగా ప్రత్యేక పరీక్షలు స్కానింగ్ చేసి నిర్ధారించారు. పిండం గర్భపంచి పక్కన ఉన్న ట్యూబ్ లో పెరగడం,అది పగిలిపోయి అధిక రక్త స్రవం జరిగింది అని కనుక్కోవటం జరిగింది. ఈ ఎటరోటోపిక్ ప్రెగ్నెన్సీ చాలా అరుదు,ఇది 70 వేల నుండి లక్ష గర్భవతులలో ఒకరికి సంభవించే అవకాశం. ఉంటుందనీ తెలిపారు. వెంటనే రోగికి రక్తంలోని 4 ఎర్ర రక్తకణాలు,3 తెల్ల రక్తకణాలు ప్యాకెడ్ సేల్స్ నాగర్ కర్నూల్ లోని బ్లడ్ బ్యాంక్ ద్వారా ఉచితంగా ఎక్కించి, అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు లోపు ప్రత్యేక వైద్య నిపుణుల బృందం అనస్తియ బృందం సంయుక్తంగా ఆపరేశనుచేసి ఆమె ప్రాణలు కాపాడటం జరిగింది. మత్తుడాక్టర్ల సహకారంల్నో ఆపరేషన్ సమయంలోసాధారణ అనిస్తీసియా ఇచ్చి చికిత్స చేయుటుం జరిగింది. రెండు రోజుల తర్వాత గర్భసంచి లో ఉన్న పిండం కూడ గుండె చప్పుడు లేకపోవడం తో మ్యానువల్ వాక్యూమ్ ఆస్పిరేషన్ ద్వారచికిత్స చేయటం జరిగింది.గత ఆరో తారీకు నుండి ఈరోజు వరకు యాదమ్మ ప్రత్యేక గైనకాలజీ భాగంలో కోల్కొని ఆరోగ్యంగ ఆసుపత్రి నుండి డిశ్చార్జి కాపటం జరిగింది.ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండ్ డాక్టర్ టి ఉషారాణి గైనకాలజీ వైద్యులను, మత్తు వైద్యులను, పాల్గొన్న నర్సింగ్ ఆఫీసర్ల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.డిశ్చార్జ్ చేసిన రోగిని ప్రత్యేకంగా పలకరించి ఇంటికి అంబులెన్స్ లో పంపారు ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి ఉషారాణి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ శేఖర్, స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ వి.నీలిమ ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ, డాక్టర్ సౌమ్య స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ శిరీష, అనస్తియ బృందం ప్రొఫెసర్ డాక్టర్ ధీరజ్, డాక్టర్ గౌతం ,డాక్టర్ సురేష్,డాక్టర్ ఉదయ్ నర్సింగ్ ఆఫీసర్స్ జరీనా,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేట కలెక్టర్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

### - జాతీయ పతాకావిష్కరణ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో బుధవారం ప్రజా పాలన దినోత్సవ వేడు కలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవల ప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన జిల్లా ప్రగతి నివేది కను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవు తున్న కార్యక్రమాలు, సాధిం చిన ప్రగతిని వివరించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సి క్త పట్నాయక్,ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి, ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా అద నపు కలెక్టర్లు సంచిత్ గా%శీ%గ్వ ర్, శ్రీను, జిల్లా గ్రంథాలయ సంస్థల ఛైర్మన్ వార్ల విజయ కుమార్, ట్రైనీ కలెక్టర్ ప్రణ య్ కుమార్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సదాశివారెడ్డి, ఆర్డీఓ రామచందర్ నాయక్,అన్ని శాఖలకు చెందిన అధికారు లు, సిబ్బంది, ప్రజలు, విద్యా ర్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించాలి. - కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలోసెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 దాకా ప్రతి గ్రామపంచా యతీలో స్వచ్ఛతా హి సేవకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. బుధవారం జెడ్పీ కార్యాల యంలో స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాలు 2025 లో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ స్వచ్ఛత హీ సేవకు సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛత పైన గ్రామ పరిశు భ్రత గ్రామాల్లో ప్లాస్టిక్ నిర్మూ లన అలాగే చెత్తాచెదారం తొలగించడం వంటి కార్యక్ర మాలు అలాగే గ్రామ పంచా యతీలో గల ఎం పీ డబ్ల్యూ వర్కర్లలకు సఫాయి మిత్రా శివీర్ ద్వారా వాళ్లకు హెల్త్ చెకప్ క్యాంపులు నిర్వహిం చాలన్నారు. అందులో భాగం గానే భారతదేశమంతటా 25 సెప్టెంబర్ నాడు నాడు జాతీ య స్థాయి శ్రమదానం కార్యక్ర మాన్ని ఏక్ దిన్ ఏ ఘంట ఏక్ సాత్ కార్యక్రమంలో భాగంగా దేశమంతటా ఉద యం 8 గంటలకు ప్రజలం దరూ, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ ఒక గంట సేపు పాల్గొనే విధంగా కార్యక్రమాన్ని చేపట్టాల న్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమము అక్టోబర్ 2 నాడు స్వచ్ఛభారత్ దివస్ తో ముగుస్తుందని తెలిపారు. ఈ సమాచారము అంత గౌవర్నమెంట్ అఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయాల్సి ఉంటుందనీ తెలిపారు. స్వచ్ఛతహి సేవలో భాగంగా జిల్లా కలెక్టర్ స్వచ్ఛత ప్రతి జ్ఞలో పాల్గొన్నారు.ఈ కార్య క్రమంలో డీ ఆర్ డి ఓ మొగు లప్ప, స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా మేనేజర్ మాలిక్ పాషా, భార్గవ్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక,శారీరక ఉల్లాసం



**నారాయణపేట జిల్లా ప్రతినిది మేజర్ న్యూస్ :** క్రీడలతో మానసిక శారీరక దారుఢ్యం ఉల్లాసం పెరుగుతాయని నారాయణపేట మండల విద్యాధికారి బాలాజీ అన్నారు.బుధవారం మండలంలోని జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు ఎంపిక అండర్ 14, 17 బాల బాలికలు కబడ్డీ వాలీబాల్ కో కో మండల స్థాయి పోటీలను నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి బాలాజీ, పాఠ శాల ప్రధానోపా ధ్యాయులు భారతి మాట్లాడుతూ క్రీడలు శరీరానికి ఎంతో శక్తినిస్తాయ ని క్రీడల వల్ల ఉల్లాసము జ్ఞాపకశక్తి ,క్రీడల వలన శారీరక ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. గుండె బలోపేతం అవుతుందనీ బరువు తగ్గుతారనీ, రోగనిరో ధక శక్తి పెరుగుతుం దని. మానసికంగా ఒత్తిడి తగ్గి, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయ న్నారు.సామాజికంగా జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణ అలవడ తాయనీ. ఇవే కాకుండా క్రీడ లు సామాజికంగా, వృత్తిప రంగా కూడా లాభదాయకం అని తెలిపారు.ఈ కార్యక్ర మంలో జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ , నరసింహ,ఎస్ ఏ పిడి రమణ శ్రీధర్ నరసింహులు, విద్యాసాగర్ విజయకుమార్ రవి గణేష్ భాను ప్రకాష్ పర్వీన్ బేగం అనిత అత్తర్ పాషా వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబండ తాండలో హెల్త్ క్యాంప్.



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండలంలోని చంద్రబండ తాండాలో డెంగ్యూ పాజిటివ్ కేసు నమోదు కావడంతో వైద్య శాఖ అప్రమత్తమైంది. బుధవారం గ్రామంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించారు.ముందుగా పైరేథ్రం స్ప్రే నిర్వహించి దోమల నివారణ చర్యలు చేపట్టారు. అనంతరం గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మొత్తం 82 మందికి మందులు పంపిణీ చేశారు. 18 మందికి మలేరియా, డెంగ్యూ పరీక్షలు జరిపి అన్ని ఫలితాలు నెగెటివ్‌గా వచ్చాయి.వైద్య సిబ్బంది గ్రామ ప్రజలకు శుభ్రత పాటించడం, దోమల నివారణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నారాయణ స్వామి, సిహెచ్ఓ జి.వి. శ్రీనివాస్, సూపర్‌వైజర్ తిరుపతమ్మ, డిఇఓ మల్లికార్జున్, ఎం ఎల్ హెచ్ పి శ్రీకాంత్, ఏఎన్ఎమ్ నాగమణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు



**మాగనూర్ మేజర్ న్యూస్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75 వ జన్మదిన సందర్భంగా బుధవారం మండలంలోని కొత్తపల్లి లో బిజెపి నాయకులు ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ మోదీ నేతృత్వంలో భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఆనంతరం మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి తిమ్మప్ప , బూత్ అధ్యక్షులు బంగి అశోక్, అంజప్ప గౌడ, లోకపల్లి హనుమంతు సోమప్ప గౌడ, భీమప్ప, డాక్టర్ కృష్ణయ్య, చంద్రశేఖర్ గౌడ, శంకర్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వ కర్మ జయంతి వేడుకలు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలం లో కాళికాదేవి గుడి దగ్గర శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో విశ్వకర్మ సంఘం సభ్యులు శాంతి, మోనాచారి, నారాయణ వెంకటేష్, కుమ్మరి వెంకట్ రాములు, వడ్ల సూరి చారి మోనేష్,వెంకట్,భారత్, నవీన్ చారి,బన్నీ,మోనేష్ ,తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి పార్టీ ఉపాధ్యక్షునిగ ఎన్నిక అయినా సుంకు ఉమేష్ కుమార్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా బీజేపీ ఉపాధ్యక్ష పదవికి ఎంపికైన సుంకు ఉమేష్ కుమార్ ఎన్నికైనందుకు వైశ్య సంఘం మరియు బీజేపీ నాయకులు అభిమానులు అభినందనలు తెలియజేసారు. భవిష్యత్తు లో ఇంకా అభివృద్ధి చెందాలని మీ నాయకత్వంలో పార్టీ మరింత బలపడాలని, ప్రజలకు సేవ చేసే దిశగా కొత్త శక్తి, స్ఫూర్తి చేకూరాలని కోరారు.

### బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట లో బుధవారం బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. సందర్భంగా నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లో పట్టణ అధ్యక్షుడు విజయ్ సాగర్ బి ఆర్ ఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, పట్టణ, మండల, గ్రామ కమిటీ సభ్యులు, సోషల్ మీడియా సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



మక్తల్ మేజర్ న్యూస్ పట్టణ కేంద్రంలో విశ్వకర్మ జయంతి వేడుకలు మక్తల్, ఉట్కూరు మండలాల విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నల్ల జనమ్మ ఆలయం నుంచి భువనేశ్వర్ ఆలయం వరకు భజనలు కీర్తనల నడుమ ర్యాలీ తీశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మక్తల్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఆధ్వర్యంలో మాద్వార్ శ్రీను, ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి రాజు, రవి బ్రదర్స్, సత్యనారాయణ చారి, విశ్వనాథ్, సాయి జ్యోతి వెంకటయ్య, విష్ణుమూర్తి, పూజా సామాన్ల దాత సివి ఆంజనేయులు, బాలు, అన్నప్రసాద దాత రాఘవేంద్ర చారి, టెంట్ హౌస్ దాత కల్పన క్రిష్ణ చారి, కర పత్రాల దాత నాగరాజు చారి, గోపాల్ చారి, సూర్య ప్రకాష్, బుడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమం నిర్వహించిన బిజె పి నాయకులు



**ధన్వాడ మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ ధన్వాడ మండల శాఖ ఆధ్వర్యంలో ధన్వాడ మండల కేంద్రం నందు జాతీయ జెండాను ఆవిష్కరించి విమోచన దినోత్సవాన్నీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఘనమైన చరిత్ర గల తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రభుత్వాలు మారిన తెలంగాణ ప్రజలకు నిజమైన స్వతంత్రం సంబరాలు నిర్వహించకుండా రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డుకోవడం శోచనీయంఅన్నారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ప్రజల సెంటిమెంట్ అయినా విమోచన దినోత్సవన్ని అధికారికంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిర్వహించకపోవడం దారుణం వారు అన్నారు. అదేవిధంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సినియర్ నాయకులు కెంచే ఉదయభాను, పంది రామచంద్రయ్య, జట్రం గోవర్ధన్ గౌడ్, కుర్వ మలేష్, మాకంసురేందర్, శివరాజ్, లంకల శ్రీనివాస్ గౌడ్, జుట్ల రాఘవేంద్ర గౌడ్, చాకలి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచనాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి...



**కోస్గి మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ కోస్గి మండల శాఖ ఆధ్వర్యంలో శివాజీ చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించి విమోచన దినోత్సవాన్నీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 రోజు యావత్తు దేశానికి స్వతంత్రం వస్తే తెలంగాణకు 13 నెలల తరువాత 1948 సెప్టెంబర్ 17 నిజాం పాలన నుంచి విమోచనం లభించిందని, తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ వాతావరణం వచ్చిందని అన్నారు. ఘనమైన చరిత్ర గల తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రభుత్వాలు మారిన తెలంగాణ ప్రజలకు నిజమైన స్వతంత్రం సంబరాలు నిర్వహించకుండా రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డుకోవడం శోచనీయంఅన్నారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ప్రజల సెంటిమెంట్ అయినా విమోచన దినోత్సవన్ని అధికారికంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిర్వహించకపోవడం దారుణం వారు అన్నారు. రాబోవు కాలంలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. అదేవిధంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు.అనంతరం ఆసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యుల ను కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రతాప్ రెడ్డి, కోటకొండ రాము, మండల పార్టీ అధ్యక్షులు పాలెం ప్రశాంత్, సేవా పక్షం మండల కన్వీనర్ సి బి వెంకటేష్, బీడీల శ్రీకాంత్, యాదయ్య గౌడ్, దామోదర్ రెడ్డి, సంగప్ప, గంగిరెడ్డి, శ్రీనివాస్, కృష్ణయ్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వస్తాం...అధికారికంగా నిర్వహిస్తాం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తామని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ,బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ విశ్వాసం వ్యక్తంచేశారు.బుధవారంతెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ తరపున జిల్లా పార్టీ కార్యాలయం దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామని మాట ఇచ్చి బి ఆర్ ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయంతో మాట తప్పాయని విమర్శించారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్య యాద వ్ ,రఘురామయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్ నందు నామాజీ రఘువీర్ యాదవ్ ,సిద్ది వెంకట్ రాములు,కృష్ణ,శ్యామ్ సుందర్ గౌడ్, మిర్చి వెంకటయ్య ,గోపాల్ యాదవ్ , రమేష్ విజయ్ నవలే శ్రీనివాస కమలాపూర్ వద్దే దత్తు నక్క సత్యనారాయణ, వై.నారాయణరెడ్డి, జాజాపూర్ మణిశంకర్ మోహన్ డీలర్ మణి, కిరణ్, చేతన్ భార తీయ జనతా పార్టీ నాయకు లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ అభయ ఆంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వీట్లు పంచిపెట్టారు.అనంతరం పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి బిజెపి కార్యకర్తలు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ మాట్లాడుతు దేశానికి నరేంద్ర మోడీ ప్రధాని కావడం దేశ ప్రజల అదృష్టమని అన్నారు.మూడు సార్లు ప్రధాని అయిన నరేంద్ర మోడీ చరిత్రలో నిలిచి పోతారని అన్నారు.దేశం కోసం పని చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీ కి యావత్ దేశ ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్య యాద వ్ ,రఘురామయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్ నందు నామాజీ రఘువీర్ యాదవ్ ,సిద్ది వెంకట్ రాములు,కృష్ణ,శ్యామ్ సుందర్ గౌడ్, మిర్చి వెంకటయ్య ,గోపాల్ యాదవ్ , రమేష్ విజయ్ నవలే శ్రీనివాస కమలాపూర్ వద్దే దత్తు నక్క సత్యనారా యణ,వై.నారాయణరెడ్డి,జాజాపూర్ మణిశంకర్ మోహన్ డీలర్ మణి,కిరణ్,చేతన్ భార తీయ జనతా పార్టీ నాయకు లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు.....



**నర్వ మేజర్ న్యూస్:** తెలంగాణ విమోచన దినోత్సవం మరియు భారత ప్రధాని నరేంద్ర మోదీ 75 వ పుట్టిన రోజును పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన, కేక్ కటింగ్ మరియు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బీజేపీ నర్వ మండల అధ్యక్షులు అజిత్ సింహా రెడ్డి అధ్యక్షతన, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, నర్వ మండల కేంద్రంలో బుధవారం జాతీయ జెండా ఆవిష్కరించి తదుపరి నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి మోదీ కి జన్మ దిన శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కుర్వ సత్యం, బిజెవైఎం జిల్లా ఉద్యక్షులు వావిళ్ళ రవీందర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ ఎంపీటీసీ నీరజ్, మాజీ సర్పంచ్ ఉండేకోడ్ జగన్నాథం, డాక్టర్ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ సంధ్య ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి విజయ్ రామ్, కోశాధికారి నాగన్న గారి యాదవ రెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి రాంపురం నరసింహ, ఆర్మీ హన్మంతు, సాకలి బొజ్జన, మహేష్ గౌడ్, నరేందర్ గౌడ్, గుర్లపల్లి వెంకట్, పెద్ద కడుమూర్ శ్రీనివాస్ రెడ్డి , మీసాల అశోక్ గౌడ్, రాయికోడ్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు మరియు బీజేపీ నాయకులు గ్రామ పెద్దలు వివిధ మోర్చల అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్వకర్మతోనే సాంకేతిక పరిజ్ఞానం మొదలు

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రతి శిల్పం, యంత్రం, సాంకేతిక పరిజ్ఞానం విశ్వకర్మతోనే మొదలైందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, ఎస్.పి.యోగేష్ గౌతం, అదనపు కలెక్టర్ రెవెన్యూ కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజేందర్ గౌడ్, కుల సంఘాల సభ్యులు శ్రీ విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విశ్వకర్మ మహర్షి మనకు కర్మయోగం, శిల్పకళ, నిర్మాణ శాస్త్రం, యాంత్రిక విజ్ఞానానికి ఆది పితామహుడిగా భావించబడతారని కొనియాడారు. ఈ విశ్వకర్మ జయంతి సందర్భంగా మనమందరం శ్రమకు గౌరవం ఇవ్వాలని, నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సంకల్పిద్దాం అని కలెక్టర్ తెలిపారు. విశ్వకర్మ చరిత్ర భవిషత్ తరాలకి తెలియజేయాల్సిన బాధ్యత మన అందరిది అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ యోగానంద్, డీపీఓ సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డీఈఆర్ వో ఎం. ఏ. రషీద్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రుల కరపత్రాల ఆవిష్కరణ



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో.దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని అమ్మవారి ఆలయంలో కరపత్రాలకు ఆలయ అర్చకులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవీ నవరాత్రుల కరపత్రాలు ఆవిష్కరణ చేశారు.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ శరన్నవరాత్రులు సందర్భంగా 11 రోజులు పాటు నిర్వహిస్తున్న కార్యక్రమానికి నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగిందని ఆ కమిటీ ద్వారానే శరన్నవరాత్రులు ఉత్సవాల కార్యచరణతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే 11 రోజులపాటు అమ్మవారు వివిధ అలంకరణలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు,ప్రతి రోజు చండీ హెూమం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ, అల్పాహారం కార్యక్రమం కూడా ఉంటుందని,అమ్మవారి (దీక్ష ) మాలధారణ వేసే భక్తులు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించగలరని తెలియజేశారు. అమ్మవారి ఆలయానికి తలకంటి సుదర్శన్ రెడ్డి గారు 10,051/- విరాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే ఈశ్వర్, హనుమంత్ రెడ్డి, శ్రీనివాసులు, శ్రీనివాస్ గౌడ్, మేకల ఎల్లయ్య, బసాల.వెంకటేశ్వర్ రెడ్డి, మునీశ్వర్ నాయుడు,%ఎూ% బుజ్జి, తలకంటి సుదర్శన్ రెడ్డి, ధరూర్ శ్రీనివాసులు,మధు, ప్రదీప్ గౌడ్, గొడుగు బాలవర్ధన్, గొడుగు శాంతన్న చిన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోడీ 75వ జన్మదిన వేడుకలు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన సందర్భంగా శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 75 కొబ్బరికాయలతో స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. తదనంతరం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 20 యూనిట్లు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు డి నారాయణ, జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్యులు వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు,జిల్లా ఉపాధ్యక్షుడు ఏ రాఘవేంద్ర గౌడ్ మండల అధ్యక్షుడు నలవోతుల విష్ణువర్ధన్ నాయుడు, యువమోర్చా అధ్యక్షుడు నరేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి ఏళ్ళస్వామి యాదవ్, మండల కార్యదర్శి రాము, మండల కోశాధికారి కుమారి రాముడు, భూత్ అధ్యక్షులు రాజేష్ శివయ్య, చరణ్ కుమార్, విరాట్ నాయుడు, తదితరులు పాల్గొనడం జరిగింది.

### మండలంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండానీ మండల అధ్యక్షుడు నలవోతుల విష్ణువర్ధన్ నాయుడు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షుడు ఏ రాఘవేందర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజాకార్ల కాలంలో దేశము మొత్తం స్వతంత్రం వచ్చినా కానీ ఒక హైదరాబాద్ సంస్థానానికి మాత్రం పూర్తి స్వతంత్రం లభించలేదు. అలాంటప్పుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ వారిపై యుద్ధం ప్రారంభించి తెలంగాణ నుండి పారిపోయేలా చేశాడని అప్పుడే తెలంగాణకు నిజ మైన స్వాతంత్రం లభించింది అందుకనే సెప్టెంబర్ 17వ తేదీ నాడు తెలంగాణ విభజన దినోత్సవం గా జరుపుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాములు యాదవ్,విరాట్,చరణ్, నరేష్ యాదవ్, రాజు, ఎల్ల స్వామి, రాము, రాముడు, రాజేష్, మధు, శివయ్య, వెంకటేష్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకులలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

అడ్డాకుల, మేజర్ న్యూస్: అడ్డాకుల మండలంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంను అధికారులు, నాయకులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల దగ్గర అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసే కృషిని కొనియాడారు. కార్యక్రమంలో అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అడ్డాకులలో ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**అడ్డాకుల,మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రంలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలను మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అభిలాషించారు. కార్యక్రమంలో నాయకులు గట్టు మల్లేష్, అరవింద్ కుమార్, మండల బీజేపీ అధ్యక్షుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్, తెలుగు తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రజాపాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, అదేవిధంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ జనార్దన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇబ్రహీం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకట్రాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెట్ డాక్టర్ శివరాం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, పిఎసిఎస్ కార్యాలయంలో ఆ సంఘ చైర్మన్ జనార్దన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, అశోక్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, జిల్లెల్ల రాములు, రమ కాంత్ రెడ్డి, ఎజాస్, చంద్రకాంత్ రెడ్డి, రాహుల్, పాండురంగారెడ్డి, ఆరిఫ్, సంతు యాదవ్, రేష్మ బేగం, కొండల్, వెంకటేష్, సురేష్, కృష్ణయ్య, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

### విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలోతెలంగాణ ప్రజా పాలన దినోత్సవవేడుకలు

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో రాధాకృష్ణ భవన్లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం కార్యాలయంలో జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంలో సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు జే. రామచంద్రారెడ్డి పతాకావిష్కరణ చేసినారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల శాఖ అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి మండలకార్యదర్శి యుగంధర్ రెడ్డి, కోశాధికారి వెంకట శెట్టి, సభ్యులు వెంకటరెడ్డి, సీనియర్ సిటిజన్స్ జిల్లా సంఘం అధ్యక్షులు వార్డెన్ చెన్నయ్య, ప్రభాకర్, పాండు, నరసయ్య, వీరేశలింగం తదితర విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో బుధవారం ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు ఎంపీడీవో శ్రవణ్ కుమార్, కార్యదర్శి రవితేజ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారుల ఇండ్లకు ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కో-ఆప్షన్ ఎస్.కె అబ్దుల్ కరీం(బాబు), దూరెడ్డి సురేందర్ రెడ్డి,బోయిన్ పల్లి ప్రవీణ్ రావు,మన్నే శ్రీనివాస్ రెడ్డి,ఆది కురుమయ్య (మేస్త్రి), మండల అధ్యక్షులు పస్పుల మల్లయ్య, కమిటీ సభ్యులు సొప్పరి నందిని,చామంతి జయ శ్రీ,ఆది శరత్ బాబు,మిద్దె నాగేష్, మిద్దె రామకృష్ణ, గుట్ట కృష్ణ,, వంశీధర్ రావు,బాలరాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### ఘనంగా విశ్వకర్మ జయంతి



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో విశ్వకర్మ జయంతిని బుధవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. రాంనగర్ కాలానిలోని బ్రహ్మంగారి దేవాలయం నందు శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా ఉదయం ప్రాతకాల పూజ, అభిషేకం, నవగ్రహ పూజ, విరాట్ విశ్వకర్మ భగవాన్ గాయత్రి మహా యజ్ఞం అనంతరం శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ విగ్రహ ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. కేరళ వాయిద్య బృందము మహిళల కోలాటలతో భజన లతో వైభవంగా పట్టణ పురవీధుల గుండా శోభాయమానంగా సాగింది. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవం, ఆలయ అభివృద్ధి కమిటీ, పట్టణ స్వర్ణకార కమిటీ ,పట్టణ కార్పెంటర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అంతకముందు బులియన్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం నిర్వహించారు. విశ్వకర్మ జయంతిలో విశ్వకర్మబంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం చుట్టూ బిజెపి జెండాలు కట్టడం నిరసిస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన.

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బుధవారం బిజెపి పార్టీ జెండాలను కట్టడాన్ని నిరసిస్తూ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు.

## ప్రజా పాలన దినోత్సవం గా సెప్టెంబర్ 17.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించడంతో అందులో భాగంగా బుధవారం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో జాతీయ జెండని టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు ఎన్నో సంక్షేమ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని తెలంగాణ ఏర్పాటులో ఎంతోమంది ఉద్యమకారుల, అమరుల త్యాగాల ఫలితంగా ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం జరిగిందని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాలన కొనసాగిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్,మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భగవాన్ విశ్వకర్మ బోధనలు ఆచరణీయం



**లింగాల, మేజర్ న్యూస్:** సమాజంలో నెలకొన్న రుగ్మతలు రూపుమాపుటకు భగవాన్ విశ్వకర్మ బోధనలు ఎంతో దోహదపడతాయని విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు పుట్టోజు మురళి చారి అన్నారు. బుధవారం దైవిక వాస్తు శిల్పి, చేతి వృత్తుల నిపుణుడైన విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను మండల కేంద్రమైన లింగాలలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా జరుపుకున్నారు. లింగాలలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వకర్మ చిత్రపటాన్ని ఉంచి తమ పనిలో పురోగతి, శ్రేయస్సు అదేవిధంగా భద్రత కోసం భక్తితో సాంప్రదాయ రీతులతో విశ్వకర్మ ను కొలుస్తూ పూజించారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వ బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు పుట్టోజు శ్రీనివాసచారి, అధ్యక్షులు పొట్టోజు మురళి చారి, ప్రధాన కార్యదర్శి నిరంజనాచారి, లక్ష్మణాచారి, నర్సింహ్మాచారి, బ్రహ్మాచారి, మల్లాచారి, మనోహరాచారి, శ్రీకాంత్ చారి, కృష్ణమాచారి, రవిచారి, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మహత్తర పోరాటం. సిపిఎం

**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శివుని మాన్యంలో బుధవారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు ముగింపు సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దశరథం నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోరాటం హిందూ,ముస్లింల మధ్య కొట్లాట కాదు, ఇది జమీందారీ అణచివేతకు వ్యతిరేకంగా సాగిన మహత్తర ఉద్యమం అన్నారు. ఈ పోరాటంలో 4000 మంది అమరులు ప్రాణాలు అర్పించగా, 3000 గ్రామాలు విముక్తి చెంది, 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ అయ్యింది అని గుర్తు చేశారు. బిజెపి చరిత్రను వక్రీకరించి మతకలహాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి చంద్ర్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు నవాబుపేట మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో చైర్మన్ హరలింగం,మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ మాడెమోని నరసింహులు,మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో,తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్,స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై విక్రమ్,మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏఈఓ ఆనంద్,మండల మహిళా సమైక్య కేంద్రంలో ఏపిఎం శ్రీహరి,మండల కేంద్రంలోని గ్రంథాలయంలో లైబ్రేరియన్ వెంకటేష్,మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రావణ్ కుమార్ లు జెండా ఆవిష్కరణలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులు,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

**కోయిల్ కొండ, మేజర్ న్యూస్ :** మండలంలో దమాయపల్లి గ్రామపంచాయతీలోని విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు మండల విశ్వకర్మ నాయకులు ఘనంగా జరుపుకున్నారు కార్యక్రమంలో ఊరేగింపు అర్చన అభిషేకాలు వివిధ భక్త కార్యక్రమాలు జరిగాయి . అదేవిధంగా అన్నదాల కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో , అన్నదాత పాండురంగా చారి ,జిల్లా సెక్రెటరీ మల్లికార్జున్ చారి. దమయపల్లి ప్రవీణ్ చారి,సురేందర్ ,భీమ చారి ,నారాయణ చారి ,విటల్ పందరిచారి, రాఘవచారి ,నరసింహ చారి ,బిక్షపతి ,లక్ష్మీనారాయణ పాండు, ఆలయ దాత అనిల్ చారి ,జిల్లా పట్టణ పట్టణ మండల గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘ ప్రతినిధులు గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అయిజలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు



**ఐజ మేజర్ న్యూస్ :** బుధవారం ఉదయం ఐజ పట్టణంలోని వివిధ కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవం వేడుకలు అధికారులు అట్టహాసంగా నిర్వహించారు. ఈ ప్రజా పాలన వినోద్ వేడుకలను మండల తాసిల్దార్ జ్యోతి తమ కార్యాలయంలో జెండాను ఎగురవేసి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐజ మండల కార్యాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు. అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో కూడా మండల ప్రజాపరిషత్ అధికారి జెండాను ఎగురవేసి ప్రజాపాలన దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఐజ మున్సిపాలిటీలో మున్సిపాలిటీ సిబ్బంది అధికారులు ప్రజాపాలన దినోత్సవం జరుపుకొని స్వీట్లు పంచుకున్నారు. మరోవైపు వివిధ పాఠశాలల్లో పోలీస్ స్టేషన్లో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రజలు కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను బుధవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంలో ఏఐసిసి కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం అల్లంపూర్ చౌరస్తా మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగు దొడ్డి దొడ్డప్ప వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు , కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

### 1.50/లక్షల నగదు, రెండున్నర తులాల బంగారు చోరీ..

కేటి దొడ్డి మేజర్ న్యూస్: **మండలంలోని చింతలకుంట గ్రామంలో తాళం వేసిన** ఇంట్లో చోరీ జరిగినట్లు ఎస్సై బి. శ్రీనివాసులు తెలిపారు. గ్రామానికి చెందిన ఆంజనేయులు మంగళవారం ఉదయం ఇంటికి తాళం వేసి, తన వ్యవసాయ పొలానికి వెళ్ళాడు. వ్యవసాయ పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి తిరిగి రాగా, ఇంటి తాళంతోపాటు బీరువా తాళాలు పగలగొట్టి ఉండటం చూసి, చోరీ జరిగినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, వారు ఘటనస్థలానికి చేరుకొని, వివరాలు సేకరించారు. గుర్తుతెలియని దుండగులు ఇంటి తాళాలు పగలగొట్టి 1.50/లక్షల నగదు, రెండున్నర తులాల బంగారు ఆభరణాలు చోరీ చేసినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## స్వచ్ఛందంగా వి హెచ్ పీ కార్యకర్తలు రక్తదానం



**రాజోలి మేజర్ న్యూస్:** శాంతి నగర్ లో రెడ్ క్రాస్ సొసైటీ బిజెపి వి హెచ్ పీసంయుక్తంగా నిర్వహించిన రక్త దాన శిబిరంలో వి హెచ్ పీ కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చేశారు ముందుగా అంబేత్కర్ విగ్రహం దగ్గర నుండి ర్యాలీగా వెళ్లి రక్త దాన శిబిరంలో రక్త దానం చేశారు ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు ఈ వి హెచ్ పీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షురాలు ఎం. జయశ్రీ

**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినోత్సవ సందర్భంగా గద్వాల పట్టణంలోని డికె. బంగ్లా లో బీజేపీ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షురాలు ఎం. జయశ్రీ,జిల్లా బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. జయశ్రీ మాట్లాడుతూ ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలు తీసుకున్న తర్వాత వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తూ, మన దేశాన్ని విశ్వ గురు స్థానం చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నారని వారు నిరు పేదల పక్షపాతి అని గత పది సంవత్సరాల లో 25 కోట్ల మంది భారతీయులకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించి దారిద్రరేఖ దిగువ ఉన్నవారికి విముక్తి కలిగించారు. గత 11 సంవత్సరాల్లో పరిపాలనలో దేశం యొక్క స్వరూపనే మార్చివేశారని ప్రపంచంలో భారతదేశాన్ని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చారని ఈ ఘనత నరేంద్ర మోడీ కి చెందుతుంది అన్నారు.అన్ని రంగాలలో దేశం ను అభివృద్ధి చేశారని అన్నారు. నాలుగు కోట్ల మందికి ఇండ్లు, ఉపాధి హామీ కూలీలను ధరలు భారీగా పెంచారు, స్థానిక సంస్థలకు 600 రెట్లు నిధులు పెంచడం, రక్షణ రంగానికి ఎనిమిది లక్షలు కోట్లు పెట్టుబడి పెట్టడం, అడిగిన ప్రతి ఒక్కరికి టాయిలెట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు , రైతులకు భారీగా ఎరువుల సబ్సిడీ , ఎం ఎస్ పి దాదాపు డబుల్ చేయడం, పీఎం కిసాన్, పీఎం గరీబ్ కళ్యాణ్ యోజన , ఆయుష్మాన్ భారత్, పీఎం విశ్వకర్మ, పీఎం సడక్ యోజన , జాతీయ రహదారులకు భారీగా నిధులు పెంచడం, బేటి బచావో బేటి పడావో, సుకన్య సమృద్ధి యోజన, త్రిబుల్ తలాఖ్ రద్దు, చట్టసభలలో 33% రిజర్వేషన్లకు పూనుకోవడం , ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం ఇలా చెబుతూ పోతే లెక్కలేనని కొత్త స్కీములు తెచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడపడం జరిగింది. కాంగ్రెస్ 60 సంవత్సరాలలో చేయలేని పనులన్నీ చేసి చూపించినటువంటి ఘనత నరేంద్ర మోడీ ది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు అప్సర్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శిలు రవి కుమార్ ఎక్బోటే,శ్యామ్ రావ్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, అక్కల రమాదేవి,జిల్లా ఉపాధ్యక్షులు బలిగేరా నల్లారెడ్డి, మల్లెం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి ,దామ నాగరాజు, శివా రెడ్డి, జిల్లా కార్యదర్శి మంజుల ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్,బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, మాలిమ్ ఇసాక్,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ,రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యుడు అనిల్,మండల అధ్యక్షులు శ్రీనివాసులు, తిరుపతి రెడ్డి, నరసింహ శెట్టి, మండల నాయకులు, పట్టణ నాయకులు తదితరులు హాజరయ్యారు.



## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

### - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మరియు ప్రభుత్వ సలహాదారు ఎ.పి. జితేందర్ రెడ్డి.



గద్వాల టౌన్ మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి %డ% ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి.జితేందర్ రెడ్డి హాజరయ్యారు. పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ తల్లి,తెలంగాణ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి %డ% క్రీడా వ్యవహారాల సలహాదారు ఎ.పి. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించి, ప్రజలకు ఇచ్చిన హామీలను నిజం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన రేషన్ కార్డుల పంపిణీని రాష్ట్రవ్యాప్తంగా 2024 జూలై 14న ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్,జిల్లా ఎస్పీ.శ్రీనివాసరావు ,గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ,నర్సింగ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు,గద్వాల్ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హనుమంతు, అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడప్ప,ఆర్.డి.ఓ. అలివేలు,ఏ. ఓ. భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

### - జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మా గాంధీజీ భారతమాత చిత్రపటాలకు పూలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించింది. ఎమ్మెల్యే మాట్లాడుతు. ఏ ప్రభుత్వం సెప్టెంబర్ 17న అధికారికంగా విమోచన దినోత్సవం జరపలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ధైర్యంగా సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం గా మరిచారని అధికారికంగా ఈ కార్యక్రమాలు జరగడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,జిల్లా సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన

### - అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా గద్వాల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులతో కలిసి, ఎమ్మెల్యే విజయుడు, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్.కేశవ్, జాతీయ జెండాను ఎగరవేసి, జాతీయ గీతా ఆలాపన చేశారు. ముందు, మహాత్మ గాంధీజీ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు,తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమల వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ విలీన దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.కుల మతాలకు అతీతంగా ఎంతో మంది నాటి రాజ్యహింసకు వ్యతిరేఖంగా పోరాడితే. విధిలేని పరిస్థితుల్లో నిజాం రాజు హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్ లో విలీనం చేశారన్నారు. భూస్వాములు,నిజాములకు వ్యతిరేకంగా వీరోచితంగా చేసిన పోరాట ఫలితంగా హైదరాబాద్ రాజ్యం భారత దేశంలో అంతర్భాగమైందని,ఆ రోజు సెప్టెంబర్ 17 తేదీ న వేడుకలు జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చక్రధర్ రావు,వెంకటేశ్వర రెడ్డి,రాజారెడ్డి, ఆతుకూరి రెహమాన్,కోటేశ్,మహేష్,జనార్దన్,రంజిత్,వెంకటేష్ నాయుడు,చక్రిధర్ రెడ్డి,గంజిపేట రాజు,డి.శేఖర్ నాయుడు, శ్రీరాములు, బి.రామచంద్ర, క్రాంతి, చింతలకుంట సురేష్ శెట్టి,నాగరాజు,సలన్న,కేశవ,పచర్ల శ్రీనివాసులు, వెంకటేష్, మునిమౌర్య, మహేష్, మద్దిలేటి, రాముడు, అంజి, చాకలిశ్రీనివాసులు, చిన్నయాదవ్, నరసింహులురాజేష్, మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రజా పాలన దినోత్సవం



**రాజోలి మేజర్ న్యూస్:** ఈ రోజు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల కేంద్రం శాంతినగర్ లో బిజెపి యువ నాయకురాలు డాక్టర్ స్నిగ్ధ రెడ్డి మాజీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి పోతుల సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ.. రజాకార్ల పాలన విముక్తి కోసం ప్రజలు ,మహిళలు ,కార్మికులు, కర్షకులు,అందరూ వీరోచితంగా పోరాడారు..1948 సెప్టెంబర్ 17 వతేదీ విమోచన దినోత్సవాన్ని భారతీయ జనతా పార్టీ మాత్రమే అధికారికంగా జరుపుతుంది..గత %దీ=ూ% పార్టీ ,ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచనం అనడానికి కూడా భయపడుతుందని కేవలం ఒక వర్గం ఓట్ల కోసమే నీచమైన రాజకీయం చేస్తున్నారని అన్నారు..తెలంగాణ విమోచన దినోత్సవానికి స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆయన నిజాం మెడలు వంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాష్ట్ర కౌన్సిలర్లు జిల్లా నాయకులు మండల నాయకులు మున్సిపాలిటీ నాయకులు అధ్యక్షులు వివిధ మోర్చాల అధ్యక్షులు యువ నాయకులు తదితర బిజెపి నాయకులు అఖిలపక్ష నాయకులు తదితరులుఉన్నారు..

## ఈ నెల 20న బాల బాలికలకు సన్మానం



**మక్తల్ మేజర్ న్యూస్ :** షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఏ అగ్రవాల్, జీతురాజ్ తోమర్ , తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఐలయ్య ఆదేశాల మేరకు ఈనెల 20 న షూటింగ్ బాల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని , రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2020 నుండి సెప్టెంబర్ 2025 వరకు జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో పాల్గొని బంగారు, వెండి పథకాలు సాధించిన, అలాగే జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో పాల్గొన్న బాల బాలికలను ప్రోత్సహించుటకు, గౌరవించుటకు ఈ నెల 20న ఉదయం 9 గంటలకు శ్రీ సత్యసాయి మందిరంలో అంతర్జాతీయ , జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో పాల్గొన్న బాల బాలికలను శాలువా, మెమొంటో అందజేసి ఘనంగా సన్మానిస్తామని ఉపాధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు. అలాగే నారాయణపేట జిల్లా నుండి 154 మంది బాలబాలికలు రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో పాల్గొన్నారు అని బి.గోపాలం తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్య ఆంజనేయులు, ఎస్. రమేష్ కుమార్, కోశాధికారి పిడి బి.రూప పాల్గొంటారని, అలాగే క్రీడాకారుల తల్లిదండ్రులను ఆహ్వానిస్తామని బి. గోపాలం తెలిపారు. మిగతా వివరాలకు 7702 713139 సంప్రదించగలరు అని అన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత: మరికల్ 2వ ఎస్సై మహేశ్వరి.



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం రాకొండ గ్రామం వాగు నుంచి మహబూబ్ నగర్ కు అర్ధరాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తుంటే రాకొండ గ్రామ శివారులో టాస్కోర్స్, మరికల్ పోలీసులు దాడులు నిర్వహించి ఇసుక టిప్పర్ను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి విచారించగా. డ్రైవర్ వాలేమోని నాగరాజు తండ్రి హనుమంతు రాకొండ గ్రామం. అర్ధరాత్రిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నందున డ్రైవర్ కం. ఓనర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మరికల్ 2వ ఎస్సైమహేశ్వరి తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక సమావేశం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులపై ప్రత్యేక సమావేశం బుధవారం జరిగింది. జిల్లా లేబర్ ఆఫీసర్ మహేష్ కుమార్, ఎంపీడీవో ధనంజయ గౌడ్, సీఐ రాంలాల్, ఎస్.ఐ రమేష్, సిపిఐ పార్టీ అధ్యక్షులు చెన్నప్ప, ఎల్కోటి నారాయణరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, కోరం మహేష్ రెడ్డి, భవన నిర్మాణ మండల అధ్యక్షుడు నరేష్ తదితరులు హాజరయ్యారు. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎంపీడీవో ధనంజయ గౌడ్ మాట్లాడుతూ %-% ఇందిరమ్మ ఇళ్ల పథకం, ఇల్లు లేని నిరుపేదలకు ఆశ్రయం కల్పిస్తోంది. కార్మికులు నిబద్ధతతో పనిచేస్తే సమయానికి ఇళ్లు పూర్తి అవుతాయి అన్నారు. లేబర్ ఆఫీసర్ మహేష్ కుమార్ %-% ప్రతి కార్మికుడికి లేబర్ కార్డు తప్పనిసరి. దీని ద్వారా సంక్షేమ పథకాలు, బీమా ప్రయోజనాలు పొందవచ్చు. నిర్మాణంలో భద్రతా ప్రమాణాలు పాటించాలి అని సూచించారు. కార్మికులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు, కార్మికులు కలిసి ఇళ్ల నిర్మాణం సజావుగా జరిగేలా నిర్ణయం తీసుకున్నారు.

## జీపీఓలను సన్మానించిన తహశీల్దార్



**మాగనూర్ మేజర్ న్యూస్ :** మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో వివిధ విభాగాల్లో పని చేసి ఇటీవల గ్రామ పాలనాధికారులుగా నియమితులై బదిలీపై వెళ్లిన జీపీఓలను బుధవారం మండల తహశీల్దార్ సురేష్, రెవెన్యూ సిబ్బంది శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామ స్థాయి పరిపాలనలో కీలక పాత్ర పోషించే జీపీఓలను వారి కృషికి, సేవలను కొనియాడారు. సన్మానించిన వారిలో మాధవి, గీ తభాయ్,అచ్చమ్మ, ఆంజనేయులు, వెంకటయ్య, బాల్ రాజ్, మహదేవ్, సత్యనారాయణ, ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాల్ రాజ్, రికార్డు అసిస్టెంట్ ఫరిద్, తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూర్‌లో ఘనంగా ప్రధాని మోదీ 75వ జన్మదిన వేడుకలు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలు ఊట్కూర్ మండల కేంద్రంలో బుధవారం ఘనంగా జరిగాయి. శ్రీరామ్ నగర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన ఆయురారోగ్యాలకు ప్రార్థనలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకుడు నాగురావు నామాజీ మాట్లాడుతూ, "మోదీ దేశానికి ఎనలేని సేవలు అందిస్తున్నారు. 80 కోట్ల మందికి ఉచిత ధాన్యం అందించారు. కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటకు తీశారు. భారత్‌ను అగ్రదేశాల సరసన నిలబెట్టారు" అన్నారు. తరువాత ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కర్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, బీజేవైఎం భరత్, గోపాల్, శివప్ప, రఘువీర్, వెంకట్రాములు, రణవీర్, తారకృష్ణ, రమేష్, రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలనా దినోత్సవం



**మాగనూర్ మేజర్ న్యూస్ :** ప్రజా పాలనా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలం వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో,రైతు వేదికలో జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సురేష్ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగ ఫలితమే మన స్వేచ్ఛా వాయువ అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తెలంగాణ కోసం పోరాడి సెప్టెంబర్ 17 న ప్రజా పాలనలోకి వచ్చిన దినమని తెలంగాణ ప్రజలకు ఎంతో ముఖ్యమైన రోజు కాబట్టి దీనిని ప్రభుత్వం పరంగా జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, శ్రీనివాస్, మండల విద్యాశాఖాధికారి మురళీధర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు




**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ముడుమల్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు థీ శేఖర్ మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర సాయుధ పోరాటం విద్యార్థులకు వివరించారు. సెప్టెంబర్ 17 ఒక ప్రత్యేకమని ఎందరో అమరుల త్యాగాలకు ప్రతీకగా అన్నారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజు, ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జన్ సురక్షా క్యాంపు



**గుండుమాల్ మేజర్ న్యూస్ :** గుండుమల్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత పైన, కేంద్ర ప్రభుత్వం పథకాలు, బ్యాంకింగ్ సేవల పైన మూడు నెలల జన్ సురక్షా క్యాంపు అవగాహన కార్యక్రమం తెలంగాణ గ్రామీణ బ్యాంకు గుడుమాల్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో బుధవారం నాడు గుడుమాల్ పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఐ ఎల్ డి ఓ గోమతి ఎల్ ఎం డి విజయకుమార్ సార్ తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ శీలా మండల ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి సార్ టి బ్రాంచ్ మేనేజర్ హరినామమ్ శర్మ ఫీల్డ్ ఆఫీసర్ సుధీర్ మండల మహిళా సమాఖ్య క్లస్టర్ కో ఆర్డినేటర్ నర్సింహులు బ్యాంక్ %దీ జ్ఞ.ాశీఱఅ% , అరుణ మరియు కౌన్సిలర్స్ బి. మల్లేష్ బి. కృష్ణ వేణి అనూష గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో %ాణవీ% విజయకుమార్ గ్రామ ప్రజలనీ ఉద్దేశిస్తూ ఆర్థిక ప్రణాళిక గురించి బడ్జెట్ గురించి జీవనోపాధి గురించి అవగాహన కల్పించారు కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలైన ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా అవ శ్యకతను వివరించారు. అలాగే బ్యాంక్ ఖాతా దారులకు %ఖ ళీజ% గురించి కూడా వివరించారు. మరియు జన్ దన్ ఖాతాలు లేని వారు కూడా %దీ జ% పాయింట్స్ దగ్గర ఖాతా తెరుచుకోవచ్చు అని తెలియజేశారు.

## ఊట్కూర్ మండలంలో సెప్టెంబర్ 19న క్రీడా పోటీలు

**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ మరియు జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు, పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్.జి.ఎఫ్) ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించబడుతున్నాయి. ఈ పోటీలు సెప్టెంబర్ 19న ఊట్కూర్ మండల పరిధిలోని చిన్నపోర్ల గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో జరుగనున్నాయి.మండల విద్యాశాఖ అధికారి మాధవి తెలిపారు. "అండర్ 17 వయస్సు గల బాల, బాలికల జట్లు మధ్య కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో పోటీలు నిర్వహిస్తాం. పాఠశాలలు తమ విద్యార్థులను జట్లుగా పంపాలి. ఒక వయస్సు గ్రూపులో పాల్గొన్న విద్యార్థులు మరో వయస్సు గ్రూపులో పాల్గొనరాదు" అని అన్నారు. అలాగే విద్యార్థులను తీసుకువచ్చేటప్పుడు బర్త్ సర్టిఫికేట్ లేదా బోనఫైడ్ సర్టిఫికేట్, విద్యార్థుల ఫోన్ నంబర్ తప్పనిసరిగా తీసుకురావాలి అని సూచించారు. అన్ని జట్లు తప్పనిసరిగా ఉదయం 9 గంటలలోపు క్రీడా ప్రాంగణానికి చేరుకోవాలని ఎంఈఓ మాధవి పత్రికా ప్రకటనలో తెలిపారు.

## ఊట్కూర్‌లో "పోషణ్ భీ - పడాయి భీ" శిక్షణా కార్యక్రమం ప్రారంభం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రం రైతు వేదికలో మంగళవారం నుంచి "పోషణ్ భీ %-% పడాయి భీ" మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణ సెప్టెంబర్ 16 నుంచి 18 వరకు కొనసాగుతుంది. అంగన్వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొంటున్న ఈ శిక్షణలో పిల్లల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం, విద్యా ప్రమాణాల మెరుగుదల, బాలల మానసిక వికాసం, పరిశుభ్రత, తల్లీబిడ్డల సంరక్షణ వంటి అంశాలపై నిపుణులు మార్గదర్శకత్వం వహిస్తున్నారు. అధికారులు, అంగన్వాడి సూపర్వైజర్ గీత మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా అంగన్వాడీ సిబ్బంది తమ పనిలో కొత్త పద్ధతులను అనుసరించేలా ప్రోత్సాహం లభిస్తుందని, పిల్లలకు సమతుల్యమైన ఆహారం అందించడంలో, వారి అకాడమిక్ ఫౌండేషన్ బలపడేలా పనిచేయడంలో ఇది ఉపయోగకరమని తెలిపారు. అలాగే, పోషకాహారం లోపం వల్ల కలిగే సమస్యలను గుర్తించడం, తల్లిదండ్రుల్లో అవగాహన పెంపొందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో అధికారులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, స్థానిక బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు.





**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో బుధవారం ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాని ఎగరవేయడం జరిగింది. మండల తాసిల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వో ఆర్ రాజు జాతీయ జెండాని ఆవిష్కరించి మండల ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా నియమితమైన గ్రామ పాలన అధికారులు నాగశేషులు కంబాలాపూర్ గ్రామానికి, జగదీశ్వర్ నాగసానిపల్లి మరియు వెంకటాపురం గ్రామాలకి, కిషన్ రావు శ్రీరంగాపురం మండల కేంద్రానికి ఎమ్మార్వో ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ గ్రామాల్లో గల రెవెన్యూ సమస్యలని త్వరగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ అధికారులను నియమించడం జరిగిందని ఆయన తెలియజేశారు. విధుల్లో నిర్లక్ష్యం చూపించిన, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నూతన అధికారులను హెచ్చరించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయం నందు ఈ ఓ ఆర్ డి రాజు, గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ సెక్రెటరీ సహదేవుడు జాతీయ జెండాలను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో తాసిల్దార్ ఆర్ రాజు, ఆర్ ఐ రాధాకృష్ణ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో రాజు వారి సిబ్బంది, పోలీసు సిబ్బంది, జెడ్పిటిసి రాజేంద్రప్రసాద్,సింగల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## లారీ ఆటో ను ఢీకొనడంతో ఇద్దరు మృతి

**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండల పరిధిలోని నాచహల్లి గ్రామ శివారులోని బాయిల్డ్ రైస్ మిల్ దగ్గర నాచహల్లి గ్రామం నుంచి పెబ్బేరుకు వెళ్తున్న ఆటోను పెబ్బేరు వైపు నుంచి నాచహల్లి గ్రామం వైపు వస్తున్న లారీ ఆటోను ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న నాచహల్లి గ్రామంకు చెందిన తెలుగు రవి 35 సంవత్సరాలు తో పాటు , పెబ్బేరు గ్రామానికి చెందిన రవి వాళ్ళ బంధువు కూడా స్పాట్ డెడ్ అయినట్లు గ్రామస్తులు తెలిపారు.

## కడుకుంట్ల గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు




**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ విమోచన దినం సందర్భంగా కడుకుంట్ల గ్రామం గ్రామపంచాయతీ దగ్గర జెండా ఆవిష్కరణ చేసిన గ్రామస్తులు. గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర గ్రామ కార్యదర్శి శేఖర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవి కిరణ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మాధవి అంగన్వాడి టీచర్ గ్రామ యూత్ అధ్యక్షుడు సురేష్, జి తిరుపతయ్య గౌడ్, కురుమన్న, రాములు, రంగారెడ్డి తదితరులు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.

## విలీన దినోత్సవం' విషయంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ దొందు దొందే: విజయ రాములు




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** 'విలీన దినోత్సవం'జరిపే విషయంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ దొందు దొందేనని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు విమర్శించారు. బుధవారం సిపిఐ ఆఫీస్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగరవేసిన అనంతరం వనపర్తి అంబేద్కర్ చౌక్ లో సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. ముందుగా తెలంగాణ సాయుధ పోరాటయోధులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దుం మైనుద్దీన్, దొడ్డి కొమరయ్య, ఐలమ్మ, సోయబుల్లా ఖాన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోరాట వారోత్సవాల ముగింపు సమావేశం సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములుముఖ్య అతిథిగా, అతిథిగా శ్రీరామ్ పాల్గొని మాట్లాడారు. ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు జై చంద్రయ్య, శ్రీరామ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, మాజీ సహాయ కార్యదర్శి ఎర్రకుర్మయ్య, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్, లక్ష్మీనారాయణ, వంశీ, బుచ్చన్న, రమణ, జ్యోతి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే వెలుగుతున్న విధి దీపాలు పడకేసిన పారిశుద్ధ్యం









**కోస్గి మేజర్ న్యూస్ (రూరల్) :** కోస్గి మండల పరిదిలోని తొగాపూర్ గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసింది. గ్రామ పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యపు నీడలో ఎటు చూసిన చెత్త చెదారం దర్శనమిస్తుంది. రోడ్లపై మురుగు నీరు పారుతూ వీధులన్ని కంపుకొడుతున్నాయి. వీధి దీపాలు సైతం నిరంతరంగా వెలుగుతున్న పట్టించుకోవడం లేదు. గ్రామ పంచాయతీ కార్యాలయం ముందున్న వీది దీపాలు పట్టపగలు వెలుగుతున్న కార్యాలయం లో ఉన్న పంచాయతీ సిబ్బందికి కనపడకపోవడం గమనార్హం.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందంజలో నాగర్ కర్నూల్ జిల్లా

**- అమరవీరులకు నివాళులర్పించిన జాతీయ పతాకావిష్కరణ చేసిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి.**





నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ : ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. పతాకావిష్కరణకు ముందు తెలంగాణ తల్లి, మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి కూడా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అదనపు కలెక్టర్లు, అమరేందర్ దేవ సహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, పత్రికా విలేఖరులు, ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా, స్వాతంత్ర్య సమరయోధులకు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, జిల్లాలోని ముఖ్యులకు, ఉద్యోగస్తులకు, విద్యార్థిని విద్యార్థులకు, మీడియా, పత్రికా ప్రతినిధులకు, ప్రత్యేకించి జిల్లా ప్రజలకుహృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ద్వారా ఏప్రిల్ నెల నుండి రేషన్ కార్డు దారులందరికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాము. జిల్లాలో ఇప్పటి వరకు 29 వేల 586 (89,068 మంది సభ్యులు) కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమైనది మరియు 83 వేల 473 మందిని పాత కార్డులలో అదనంగా చేర్చడం జరిగింది. మొత్తం 2 లక్షల 64 వేల 174 కార్డులకు గాను 8 లక్షల 52 వేల 863 మందికి ప్రతి నెలకి 5 వెల 431.035 మెట్రిక్ టన్నుల బియ్యం రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నాము.

## రక్తదానం మానవతా ధర్మం - ప్రతి ఒక్కరు రక్తదానానికి ముందుకు రావాలి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ సహకారంతో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని బ్లడ్ బ్యాంక్ నందు నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఉషా రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ "రక్తదానం అనేది అత్యంత పవిత్రమైన సేవ. మనిషి చేసే దానాల్లో రక్తదానం గొప్పది. ఒక్క యూనిట్ రక్తం మూడు ప్రాణాలను కాపాడగలదు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదు, అది మనిషి శరీరంలో మాత్రమే ఉత్పత్తి అవుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్‌లో రక్తదాన కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా తీసుకొని, సమాజంలో రక్తదానం అవసరాన్ని విస్తృతంగా తెలియజేయాలి. ప్రతి ఇంటి నుంచి ఒక రక్తదాత ముందుకు వస్తే, మన జిల్లా మాత్రమే కాదు, రాష్ట్రం మొత్తంలో రక్త సమస్య ఉండదు" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎమ్.హెచ్.ఓ డా. వెంకట్ దాస్, ఎన్.హెచ్.ఎమ్. డీపీఓ రేనయ్య, డిప్యూటీ డెమో గోపాల చారి, రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ రమేష్ రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, ఆసుపత్రి పర్యవేక్షణాధికారులు డా. ప్రశాంత్, డా. శ్రీకాంత్, బ్లడ్ బ్యాంక్ వైద్య అధికారి, రెడ్ క్రాస్ సభ్యులు కృష్ణ రావు, శ్రీనివాసులు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు.



**వనపర్తి, మేజర్ న్యూస్:** భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆయనతోపాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడని చెప్పారు. హిందూ పురాణాల ప్రకారం ఋగ్వేదంలో, కృష్ణ యజుర్వేదంలో సృష్టి కర్తగా విశ్వకర్మను పరిగణిస్తారని చెప్పారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా అధికారులు, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మాచారి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్
నారాయణపేట్ జిల్లా : మద్దూరు, కొత్తపల్లి
జోగులాంబగద్వాల జిల్లా :
ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757